కర్నూలు । నంద్యాల
వార్త
05 ఫిబ్రవరి , 2024 సోమవారం పేజీలు 4

### అయ్యా.. జిల్లా విద్యాశాఖ అధికారులు..

# ప్రైవేట్ పాఠశాలలపై.. దృష్టి పెట్టండి..!

- నిభంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు
- అర్హతలేని ఉపాధ్యాఉలచే భోధన
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న.. ఒ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం
- ట్యూషన్ ఫీజు పేరుతో పాఠశాల పేరులేకుండా.. రషీదులు..!

నంద్యాల జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన అదేశాలను ఏమాత్రం పాటించక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉన్నారనే ఆరోపణలు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానసిక ఒత్తిడికి గురి చేయడంతో పాటు.. అధిక ఫీజులు ఎందుకు వసూలు చేస్తువున్నారన్న వ్యక్తిపై దురుసుగా మాట్లాడిన సంఘటనలు ఉన్నాయి. ఒప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ట్యూషన్ ఫీజు పేరుతో పాఠశాల పేరులేకుండా రషీదు ఇవ్వడం గమనార్హం.

**నంద్యాల విద్యా,ఫిబ్రవరి4, ప్రభాతవార్త:**
నందికొట్కూరు లోని ఓ ప్రైవేట్ స్కూలు యాజమాన్యం.. నిభంధన లకు విరుద్ధంగా వ్యవహారిస్తూ విద్యార్థులపై మానసిక ఒత్తిడికి గురి చేయడంతో పాటు అధిక ఫీజులు వసూలు చేస్తువున్నారన్న వ్యక్తిపై దురుసుగా మాట్లాడిన సంఘటనలు ఉన్నాయి. అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నపప్పటికి ఆర్థికంగా విద్యార్థుల తల్లిదండ్రు లను కోలుకోలేని స్థితిలో ఉన్న సంఘటనలు కొ..కొల్లలుగా ఉన్నాయి. ట్యూషన్ ఫీజు పేరుతోను, కంప్యూటర్ విద్య పేరుతోను అర్హతలేని ఉపాధ్యా యులతో భోధన జరుగు తున్నప్పటికి విద్యాశాఖ కళ్ళు




మూసుకొని ఉండడంపై పలు ఆరోపణలు వినిపిస్తూన్నాయి. యాజమాన్యాలు బి.ఇ.డి. టి.టి.సి. సర్టిఫికెట్లను అద్దెకు తెచ్చుకొని అర్హతలేని వారితో విద్యర్థులకు భోదన జరుగుతుందని విద్యార్థి సంఘాలు రోపిస్తున్నాయి,

• వివరాలు 2లో

## అచ్చెంనాయుడిని కలిసిన టీడీపీ సీనియర్ నాయకులు

**గడివేముల, ఫిబ్రవరి04, ప్రభాతవార్త;**
గడివేముల మండలంలోని బూజునూరు గ్రామం నుంచి పంట రామచంద్రారెడ్డి ఈనెల 3వ తేదీన మంగళగిరిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర నాయకులు అచ్చెంనాయుడిని కలిశారు. మండలంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని



సూచించారని వారు చెప్పారు. సీనియర్ మండల నాయకులు కలిసిన వారిలో గడివేముల కూడా ఉన్నారు.



- బాబు పర్యటనతో పెరిగిన ప్రజాబలం
- సిట్టింగ్‌ల అక్రమాలే వైసీపీకి శాపాలు
- ఎమ్మెల్యేల అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం
- కర్నూలు జిల్లాలో టిడిపి గెలుపు తథ్యం

- బిటి నాయుడు



# టీడీపీకి.. సానుకూల.. పవనాలు..!

అధికార వైసిపి పార్టీ ఎమ్మెల్యేలు చేసిన అక్రమాలే వారి పాలిట శాపాలుగా మారాయని తెలుగుదేశం పార్టీ నేతలు చెబుతున్నారు. ఎక్కడైనా సిట్టింగ్ అభ్యర్థులు సునాయాసంగా గెలిచే అవకాశాలు ఉంటాయి కానీ... కర్నూలు జిల్లాలో సిట్టింగులు ఎవరికి గెలుపు దక్కదని తెలుగుదేశం పార్టీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. వారిని ఎవరు ఓడించాల్సిన అవసరం లేదని... వారు చేసిన ప్రజా వ్యతిరేక పనులే వారిని ఓడిస్తాయని వారంటున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత కూడా ప్రజల్లో బాగా కనిపిస్తుందని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు చెబుతున్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చారని... ఆ ఒక్క అవకాశంతో జీవితంలో మరెప్పుడూ అవకాశం పొందలేని స్థితికి వెళ్లారని ఆయన అన్నారు.

• వివరాలు 2లో

కర్నూలు, ప్రభాతవార్త :

# ఆదోని అభివృద్ధి చెందాలంటే..!

- ప్రజలు మేల్కొనాలి, యువకుల్లో ప్రశ్నించే తత్వం రావాలి..
- రెండో ముంబై పేరు కాస్త..
- పాలకుల వైఫల్యంతో అభివృద్ధి లేక మూడు రాజధానులుగా మారింది..
- మీ ప్రశ్న మా సమాధానం కార్యక్రమంలో జనసేన భాద్యుడు మల్లప్ప




**ఆదోని, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
ఆదోని అభివృద్ధి చెందాలంటే ప్రజలు మేల్కొనాలి.. యువకుల్లో ప్రశ్నించే తత్వం రావాలి..దశాబ్దాల క్రితం ఆదోనికి ఒక గొప్ప చరిత్ర ఉండేది ఆ పేరే రెండో ముంబై రెండో ముంబై అంటే అర్థం ఏమిటో తెలుసా..నేటితరం యువత తెలుసుకోవాలి..? దేశంలో బొంబాయిలో ఆ నాడు ఎన్ని పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు ఉండేవో,పశ్చిమ భారతదేశంగా పేర్కొనే 5రాష్ట్రాలలో ఆంధ్రాలో పశ్చిమ ప్రదేశం అయిన మన ఆదోని ఆనాడే వ్యాపార,వాణిజ్య రంగంలో వేలకు వేలు ఉద్యోగాలు, కార్మికులు, కర్షకులు,కూలీలతో కళకళలాడేదని నేడు మన ఆదోని దౌర్భాగ్యం ఎలా ఉందంటే వైకాపా ప్రభుత్వం ఏర్ప డ్డాక మూడు ముక్కలాటలు మల్లె,మూడు రాజధా నులు అభివృద్ధికి నోచుకోక ఎలా కుంటుపడిందో అంతకుంటే హీనమైన స్థితికి నేతలు దిగజార్చారని జనసేన భాద్యుడు మల్లప్ప పేర్కొన్నారు. ఆదివారం ఎస్‌కెవి ఫంక్షన్ హాల్‌లో ఆదోని అభివృద్ధి అనే అంశంపై మీ ప్రశ్న మా సమాధానం అంటూ జన సేన పార్టీ తరుపున జనసేన భాద్యుడుమల్లప్ప ఆదోని చరిత్రలో ఎన్నడూ చేయలేని..

2లో

# నంద్యాల క్యాన్సర్ సెంటర్ పేద ప్రజలకు మరింత ప్రయోజనం

- ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తుచేస్తు నంద్యాల్లో 100 పడకల సామార్థ్యం కలిగిన క్యాన్సర్ కేంద్రం ప్రజలకు మరింత ప్రయోజనంగా ఉంటుందని నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయానంద హాస్పటల్‌లో స్టార్కినోస్ క్యాన్సర్ సెంటర్‌ను ఆసుపత్రి మెడికల్ డైరెక్టరు డా.భార్గవ్‌రెడ్డి అధ్యక్షతన




నూతనంగా ఆదివారం ప్రారంభించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మైనార్టీ అభివృద్ధి సలహాదారు హాబిబుల్లా, హెల్త్‌కేర్ చీఫ్ గ్రోత్ అఫీసర్ త్రిపియారావులు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నంద్యాలలో రోగులకు నాణ్యమైన, సమగ్రమైన అంకాలజీ సేవలను కేర్ సేవలను అందించడానికి ఈక్యాన్సర్ సేవలను 100 పడకల సౌకర్యం కలిగిన కేంద్రంగా ఏర్పాటు చేశామన్నారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రోలినాక్ మిషన్ వంటి అధునాతన రేడియోథెరఫి పరికరాలను కలిగి ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోగులకు శ్రద్ధ, మరియు కరుణతో చికిత్స చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భవనాశి శ్రీరామమూర్తి, డైరెక్టర్లు, రోటరీక్లబ్ సభ్యులు, కాకనూరు శివనాగిరెడ్డి, సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సమరాంగణం..

# సర్వేలే ప్రామాణిక రణం..!

- సమరానికి ప్రారబ్దం..అభ్యర్థుల ప్రకటన నిశ్శబ్దం..
- బలబలాలు, కుల సమీకరణాలే కీలకం..
- సొంతంగా సర్వేలు చేయించుకుంటున్న పార్టీలు..
- కులాలు, మతాల ఓటర్ల శాతాలతో కుస్తీ..
- ఎవరి లెక్కలు వారివే.. ఎవరి ధీమా వారిదే..
- సందల్లో సడేమియాలా.. యూట్యూబ్ ఛానళ్ల జోరు..
- ప్రారంభమైన ఎన్ని'కలల' సందడి..

"ఎన్నికలు దగ్గరకు వచ్చే కొద్ది రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.. ఇప్పటికే అధికార, ప్రతిపక్ష పార్టీలు కొన్ని స్థానాలకు ఇంఛార్జీలను ప్రకటించేసాయి.. టికెట్టు వస్తుందన్న ధీమాతో పలువురు అభ్యర్థులు తమ ప్రచారాలను ప్రారంభించి ముమ్మరంగా పర్యటిస్తున్నారు.. పార్టీలు కూడా అంతర్గతంగా సర్వేలు చేయించుకుని బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు పావులు కదుపుతున్నాయి.. ఆ సర్వేలలో పలు వర్గాల ఓట్ల శాతంతో పాటు కులాలు తాజాగా మతాలకు సంబందించిన ఓట్ల సంఖ్య కూడా ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.. అభ్యర్థుల ప్రకటన ప్రారంభం అయినప్పటికీ పూర్తి స్థాయిలో అభ్యర్థుల పేర్లు, పొత్తుల అంశాలు తేలితే రాజకీయ ముఖ చిత్రం మరింత స్పష్టం కానుంది"..

**కోసిగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగను న్నాయి.. అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంటుకు కూడా ఒకేసారి ఎన్నికలు జరుగను న్నాయి. 2014లో టీడీపీ, బీజేపీ, జనసేనలు కూటమిగా కలిసి పోటీ చేయగా వైసీపీ ఒంటరిగానే పోటీ చేసింది.. 2019 వచ్చే సరికి అదే వైసీపీ తిరిగి ఒంటరిగానే పోటీ చేయగా టీడీపీ, బీజేపీలు విడి, విడిగా పోటీ చేసాయి.. అయితే జనసేన మాత్రం కమ్యూనిస్టులతో జత కట్టి పోటీ చేసింది.. అయినప్పటికి జనసేన పార్టీ తన ఉనికిని చాటుకోలేక పోయింది..ఇక అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తుం డడంతో మరో రెండు నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి.. ఎన్నికల్లో గెలుపు గుర్రాల అభ్యర్థుల ఎంపిక కీలకం కావడం తో అన్ని పార్టీలు బలమైన అభ్య ర్థులను బరిలో నిలిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి..

• వివరాలు 2లో

# నంద్యాల ఎంపీ టికెట్.. నాకే..!

నంద్యాల ఎంపీ టికెట్ నాకే, పుకార్లు నమ్మవద్దని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రకటించారు. అదివారం పట్టణంలోని బ్రహ్మంగారిమఠం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బిసి జయహో కార్యక్రమంలో మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ టికెట్ కేటాయింపు విషయంలో కొందరు పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని, తన పనితీరును చూసి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నంద్యాల ఎంపీ టికెట్‌తో పాటు నందికొట్కూరు, పాణ్యం నియోజకవర్గాల ఎంఎల్‌ఏ అభ్యర్థుల ఎంపిక చేశారని, ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు.

**పుకార్లు నమ్మవద్దు : మాండ్ర శివానందరెడ్డి**

**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
మహిళలు, బీసీలకు రాజకీయ కోటా కేటాయించి వారి అభివృద్ధికి కృషి చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. ఎక్కడ చూసినా బీసీలు సర్పంచ్‌లు, ఎంపీపీలు, జెడ్‌పిటిసిలు, జెడ్పి చైర్మన్‌లు, ఎంఎల్‌ఏలుగా రాణిస్తున్నారంటే, అందుకు కారణం తెలుగుదేశం వారిని ప్రోత్సహించడమేనన్నారు. వైసీపీ హయాంలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వైసీపీ ప్రభుత్వం గట్టిగా చెబుతుందని, అయితే అయా కార్పొరేషన్ల చైర్మన్‌లుగా ఎన్నికైన వారికి ఒక కార్యాలయం కూడా లేదని, కనీసం కార్పొరేషన్ చైర్మన్‌లు కూర్చుకునేందుకు కుర్చీలు కూడా లేవన్నారు. కార్పోరేషన్లకు నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. బీసీ సోదరులకు చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ ప్రోగ్రాం కింద ప్రత్యేక రక్షణ చట్టం తెస్తున్నారన్నారు. కేవలం ఎస్‌సి ఎస్‌టీలకే ప్రత్యేక రక్షణ చట్టం ఉందని, ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో టీడీపీ బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయనుందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో వైసీపీ హయాంలో ఒక్క అభివృద్ధి కూడా జరుగలేదన్నారు. మిడుతూరు మండలంలోని అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులకు గురైతే నిధులు మంజూరు చేయకపోవడంతో రిజర్వాయర్ ఖాళీగా ఉందన్నారు. అక్కడి నుంచి నందికొట్కూరు మున్సిపాలిటీకి గత టిడిపి హయాంలో సుమారు రూ.100 కోట్లతో మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకుంటే వైసీపీ అధికారంలోకి వచ్చాక పథకం కార్యరూపం దాల్చలేదన్నారు. రిజర్వాయర్ మరమ్మతులకే కొన్ని నిధులు మంజూరు చేయలేని ఈ ప్రభుత్వం పట్టణ ప్రజలకు కనీసం మంచినీరు అందించే స్థితిలో లేదన్నారు. బీసీలకు మొదటి నుంచి అండగా ఉన్న టీడీపీకి పట్టం కట్టాలని మాండ్ర కోరారు. భారీ ఎత్తున టీడీపీ కార్యకర్తలు, అభిమానులు హాజరైన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్‌సి సెల్ అర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, భాస్కరరెడ్డి, గిరీశ్వరరెడ్డి, ముర్తుజా, వేణు, వెంకటేశ్వర్లు యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.





### శ్రీశైలం గడ్డపై ఎన్నికల సమరానికి..

# సిద్ధమా.. సంసిద్ధమా..!

: జయహో బిసి కార్యక్రమాలతో ఉపందుకుంటున్న మాజీ ఎంఎల్ఏ బుడ్డా
: వైసిపి కార్యక్రమాలో ప్రజలోకి వెళ్తూన్న ఎంఎల్ఏ శిల్పా
: నేటికి తేలని టికెట్ల భాగోతం
: టికెట్ వచ్చిన రాకపోయిన పార్టీ క్యాడర్ కోసం పనిచేస్తాం







**ఆత్మకూరు ఫిబ్రవరి4, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఎన్నికల వాతవరణం వేడెక్కెతున్న నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మరో వైపు తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గాల వారిగా అసెంబ్లీ అభ్యర్థులను పేరుల జాబితాను విడుదల చేసుకుంటూ వస్తున్నారు. ఇదే తరహాలోనే వైసిపి పార్టీలో రాష్ట్ర అధిష్టానం పెద్దలు ఇప్పటి వరకు 6విడతల అసెంబ్లీ నియోజకవర్గాల ఎంఎల్ఏ అభ్యర్థుల జాబితాలను విడుదల చేసింది. ఇందులో భాగంగానే శ్రీశైలం గడ్డపై త్వరలో జరగబోయో ఎన్నికల సమరానికి సిద్ధం..! అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా భారీ బహిరంగ సభలు విజయవంతంగా కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు మేము ఏమి తక్కువనా అంటూ ఎన్నికల సంబరానికి...

2లో

## డ్రైవర్లకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది : టీజీ భరత్

**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః**
తమ పార్టీ డ్రైవర్లకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో సేఫ్టి డ్రైవర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై టీజీ భరత్ చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు ప్రతే ్యక గుర్తింపు ఉండేలా డ్రైవర్స్ డేటాను ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని హామి ఇచ్చారు. ఈప్రభుత్వంలో నిరి ర్యమైన కార్పొరేషన్లను తమ ప్రభుత్వం రాగానే పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు డ్రైవర్లు చనిపోతే ఎంత పరిహారం చెల్లించాలి ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న దానిపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. కర్నూలులో అర్హులందరికి ఇళ్లు ఇప్పించేందుకు తాను కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి డ్రైవర్లలందరు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందని తమ పార్టీ అధికారంలోకి వచ్చాక డ్రైవర్ల భవిష్యతు_ బాగుండేలా మంచి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సేఫ్టి డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

- ఎమ్మెల్యే హాఫీజ్, మేయర్ బి వై




**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః**
జగనన్న ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రభుత్వమని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, నగర మేయర్ బి వై రామయ్యలు పేర్కొన్నారు. నగరంలోని 2వ వార్డులో నూతన ఎస్సీ కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న చెప్పెవిధంగా నా ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీ చెప్పె విధంగా ప్రతి ఒక్కరికి మేలు చేస్తున్నారన్నారు. నగర అభివృద్ధి మన ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. జోహరాపురం, ఆనంద్ టాకీస్, బిర్లాగేట్ నందు వున్న బ్రిడ్జిలు, పార్కు, పాఠశాలలు, స్మశాన వాటికలు, నూతన నీటి పైపులైన్, పురాతన దేవాల యాల అభివద్ధికి నిధులు కేటాయించడం, ట్రాన్స్ ఫార్మర్ల కెపాసిటి పెంచడం, రోడ్స్, డ్రైనేజీ, అర్భన్ హెల్త్ సెంటర్లు తదితర అభివద్ధి పనులు వైసీపీ ప్రభుత్వ హాయంలో జరిగినవే అన్నారు. ఎస్సీ, ఎస్టీ నాయకులు మాట్లాడుతూ కోవిడ్ సమ యంలో కర్నూలు ఎమ్మెల్యే అందించిన సేవలు మరువలేనివి అన్నారు. బడుగు బలహీనవర్గాల వారికి జగనన్న ప్రభుత్వం లో 50 శాతం మహిళలకు నామినేటెడ్ పదవులు కేటాయించడం, నగరంలో ఎస్సీ మహిళకు డిప్యూటి మేయర్, కో అప్షన్ మెంబరు పలు పదవులను కేటాయించి మమ్ములను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరో సారి ముఖ్యమంత్రిగా జగనన్నను, ఎమ్మెల్యేగా హాఫీజ్‌ఖాన్‌ను గెలిపించుకునేందుకు మేం సిద్ధం అన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీకి సానుకూల పవనాలు..!

(మొదటి పేజీ తరువాయి ) : ప్రజల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలిచిపోయిందని అంటున్నారు. టీడీపీ చేసిన అభివృద్ధి తాము చేయబోయే అభివృద్ధి ప్రజలకు అర్థమవుతుందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ ప్రజాధనంతో పాటు ప్రజల ఆస్తులను కూడా దోచుకున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో అన్ని స్థానాలలో గెలుస్తుందని బీటి నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

తాజాగా కర్నూలు జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న హడావిడి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ తరచుగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆ పార్టీ జిల్లా స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించడమే కాక రాష్ట్ర నాయకత్వం కూడా జిల్లాను సందర్శిస్తోంది. ఇదే క్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తాజాగా పత్తికొండ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని అన్ని నియోజకవర్గాలపై సమీక్ష నిర్వహించారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రతి నియోజకవర్గంలోని సిట్టింగ్ ఎమ్మెల్యేపై ప్రత్యక్ష విమర్శలు చేశారు. ఆయన చేసిన బహిరంగ విమర్శలు ప్రజలలో చర్చకు దారితీశాయి. ఇంతకాలం నాయకులు చేసిన తప్పిదాలు కొందరికే తెలిసాయి. అయితే చంద్రబాబు నాయుడు ఒక్కొక్క వైసీపీ ఎమ్మెల్యే చేసిన అక్రమాలను బహిరంగంగా చెప్పడంతో సిట్టింగ్ శాసనసభ్యుల అక్రమాలపై చర్చ ప్రారంభమైంది. అలాంటి చర్చకు తెలుగుదేశం పార్టీ నాయకులు బాగా అవకాశం కల్పిస్తున్నారు. ఎక్కడికి అక్కడ అధికార పార్టీ నాయకులు చేసిన అక్రమాలు, భూ దందా పేరుతో చేసిన దోపిడీ, ఇతర ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ప్రజలలో తీసుకొస్తున్నారు. దీంతో సాధారణంగా అధికార పార్టీపై వచ్చే వ్యతిరేకత కన్నా రెట్టింపు వ్యతిరేకత వస్తుంది. ఈ పరిస్థితులను తెలుగుదేశం పార్టీ తమకు అనుకూలంగా మలుచుకుంటుంది. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలపై చేసిన విమర్శలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని బిటి నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ మేరకు ఆయా నియోజకవర్గాలలోని టిడిపి కేడర్‌తో ఆయన ప్రత్యేక చర్చలు జరుపుతున్నారు. తమ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన విమర్శలు.. ఆయా ప్రాంత కార్యకర్తలకు వివరించి... గ్రామ స్థాయి నుంచి ప్రజల్లో చర్చ జరిగేలా ప్రయత్నించాలని సూచిస్తున్నారు. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో కార్యకర్తలు అధికార పార్టీ వ్యతిరేకతపై చర్చ జరిగేలా చూడాలని సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల వలన బాధింపబడిన బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన చెబుతున్నారు. అధికార పార్టీ బాధితులకు మద్దతుగా నిలుస్తామని ఆయన బహిరంగంగా ప్రకటించారు. అంతేగాక తమ కార్యకర్తల విషయంలో కానీ, నాయకుల విషయంలో కానీ అధికార పార్టీ దురుసుగా ప్రవర్తిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరిస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారుల ద్వారా తమ కార్యకర్తలను, నాయకులను వేధించే పనులు చేస్తే సహించమని, ఎంతకైనా పోరాడుతామని నాయుడు చెబుతున్నారు. ఏది ఏమైనా వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన ప్రజా దోపిడిని ప్రజల ముందు బహిర్గతం చేస్తామని ఆయన చెబుతున్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని... చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో జరిగిన ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రస్తుత ప్రభుత్వంలో కనిపించడం లేదంటున్నారు. చంద్రబాబు పాలనను ప్రజలు ఇంకా మరువలేదని ఆయన అంటున్నారు. ఇప్పటికి కూడా ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ క్రమంలో తాము జిల్లాలో అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

# ఎన్నికల సమరాంగణం.. సర్వేలే ప్రామాణిక రణం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అందుకోసం ప్రధాన పార్టీలు వివిధ సంస్థల సర్వేలతో పాటు అంతర్గత సర్వేలపై ఆధారపడుతున్నాయి..

**సమీకరణాలు కీలకమే:** అభ్యర్థి గెలుపులో కీలకమైన కులాలు, వర్గాలు, ఓట్ల శాతం, ప్రభుత్వంపై సానుకూలత, వ్యతిరేకత తదితర అంశాల ఆధారంగా పలు జాతీయ సంస్థలు ఇప్పటికే తమ తమ సర్వే ఫలితాలను వెల్లడిస్తున్నాయి.. కొన్ని అధికార పక్షానికి అనుకూలంగా ఉంటుండగా, కొన్ని వ్యతిరేకంగా ఉంటున్నాయి.. వీటితో పాటు అధికార, ప్రతిపక్షాలకు సంబంధించి సొంత సర్వే సంస్థలతో పరిస్థితిని అంచనా వేయిస్తున్నాయి.. ఇదే అదునుగా పలు యూ ట్యూబ్ వీడియో ఛానాళ్లు తాము చేసిన సర్వేలను ప్రజలతో పాటు పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు చెబుతున్న సమీకరణాలపై జోరుగా కొనసాగిస్తున్నాయి.. అయితే ఈ సమీకరణాపై నమ్మకం లేక పలువురు అభ్యర్థులు విజయావకాశాలపై తమ సొంత యంత్రాంగంతో రహస్యంగా సర్వేలు చేయించుకుంటున్నారు..ఆనవాయితీగా ఈ ఎన్నికల్లో కూడా అగ్రవర్ణాల సామాజిక వర్గానికే అధిక ప్రాధాన్యత లభిస్తున్నట్లు తెలుస్తోంది..

**ఏ క్షణం ఏ బంధమో.. వైసీపీ ఒంటరి పోరాటమేనా?..**

వైఎస్సార్‌సీపీ పార్టీ జగన్ నేతృత్వంలో రాబోవు ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగనుండగా, వైకాపాను ఓడించేందుకు టీడీపీ, జనసేన పార్టీలు ఏకమై బంధం కొనసాగిస్తుండడం విశేషం.. కాగా ఈ రెండు పార్టీలతో పాటు తాజాగా కాంగ్రెసు అధిష్టానం దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తనయ షర్మిలాకు కాంగ్రెసు పగ్గాలు అప్పజెప్పి ఆంధ్రరాష్ట్ర రాజకీయాల్లోకి దింపింది.. ఈ మూడు పార్టీలు ఏకమైనప్పటికీ వైకాపా మాత్రం సింగల్‌గానే పోటీకి సై అంటూ కాలు దువ్వుతోంది..అయితే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీతో చర్చించి అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి మద్దతు తెలిపాలని తమ పార్టీతో బంధం పెంచుకోవాలని కోరినట్లు సమాచారం.. కాగా వైకాపాను దించడానికి టీడీపీ, జనసేన, కాంగ్రెసు పార్టీలు ఏకం కానున్నాయి..కానీ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయని వైకాపా నేతలు తెలుపుతుండగా, రాష్ట్రం పూర్తిగా అప్పుల పాలయిందని, ఈ ప్రభుత్వంలో అవినీతి అనంతంగా పెరిగి పోయిందని, అభివృద్ధి అనే మాట కనుమరుగైందని మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలు అడుక్కుతినే పరిస్థితులు తప్పవని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ విమర్శనాస్త్రాలు గురిపెడుతున్నాయి.. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షాలైన టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలసి వైఎస్సార్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడిస్తామని శపథాలు చేస్తున్నాయి కానీ, ఈ మూడు పార్టీల్లోనే ప్రస్తుతానికి సఖ్యత కొరవడినట్లు పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు..అయినా ఎన్నికలకు ఇంకా సమయం ఉంది గనుక రాజకీయాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలీదు.. రాజకీయాల్లో ఒక స్పష్టమైన అవగాహన వచ్చిన తరువాత రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారునున్నాయి..

# శ్రీశైలం గడ్డపై ఎన్నికల సమరానికి.. సిద్దమా.. సంసిద్దమా..!

(మొదటి పేజీ తరువాయి ) :

మేము సంసిద్దంగా ఉన్నాము అంటూ అధికార పార్టీ నేతలకు దీటుగా సవాల్ విసురుతున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రాజకీయం ఉపందుకుందని చెప్పవచ్చు. వైసిపి పార్టీలో ఆంధ్రప్రదేశ్ ఎథిక్స్ కమిటి చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి వైసిపి సంక్షేమ పథకాలు ప్రజలో విస్తృతంగా ప్రచారాలు చేస్తూ పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేపడుతూ వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10వతేదిన రాయలసీమ అనంతాపురం జిల్లాలో జరిగే సిద్దం అనే కార్యక్రమానాకి దాదాపుగా 200ల బస్సులో ప్రజలను తీసుకెళ్లే విదంగా ప్రణాళికలు సిద్దం చేసుకున్నారు. ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి తోడుగా తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి, శిల్పా భూవనేశ్వరరెడ్డిలు కలసి అధికార పార్టీలో కొత్త తరహా రాజకీయ వ్యూహానికి బాటలు వేస్తున్నారు. మరో సరికత్త రాజకీయం నియోజకవర్గంలో ఒక్కేడే అధికార పార్టీ కార్యక్రమాలను దీటుగా ఎదుర్కొంటూ ఉరురా వాడడన జన నీరాజనంతో ప్రజాదరణ పొందుతున్న మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి తెలుగుదేశంపార్టీలో శ్రీశైలం నియోజకవర్గం టికెట్ ఖాయం కావడంతో నాయకులో, కార్యకర్తలో ఉత్సహాం నింపింది. వైసిపి పార్టీలో ఇంత వరకు శ్రీశైలం నియోజకవర్గం టికెట్ ఎవరి పేర్లు పార్టీ ఆదిష్టానం ప్రకటించకపోవడంతో నేతలు, కార్యకర్తలు సందిగ్దంలో ఉన్నట్లు మరో చర్చ కొనసాగుతుంది. శ్రీశైలం గడ్డపై ఎంఎల్ఏ పీఠం అభ్యర్థిగా అధికార పార్టీలో ఎవరికి వరిస్తుందో అంటూ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఆశాగా ఎదురుచూస్తున్నారు. ఇద్దరు సమయోదులు నియోజకవర్గ ప్రజలో విస్తృతంగా అధికార, ప్రతిక్ష పార్టీల సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ ప్రజలోనే ఉంటూ దాదాపుగా రెండు నెలల నుంచి నియోజకవర్గంలో ముందస్తుగానే ఎన్నికల వాతవరణం మొదలైందని ఆయా పార్టీల నాయకులు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైన్నప్పటికి త్వరలో జరగబోయో శ్రీశైలం గడ్డపై ఎన్నికల సమయానికి అధికార పార్టీ నేతలు సిద్దంగా ఉన్నారా లేదా తెలుగుదేశం పార్టీ నాయకులు సంసిద్దంగా బరిలో నిలిచేందుకు ప్రజలో ముందుకు వెళ్తారా అనే విషయం తెలియాల్సి ఉంది.

# అయ్యా.. జిల్లా విద్యాశాఖ అధికారులు.. ప్రైవేట్ పాఠశాలలపై.. దృష్టి పెట్టండి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కొంత మంది ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ట్యూషన్ ఫీజు పేరుతో పాఠశాల పేరులేకుండా రషీదులు కూడ గమనార్హం. ప్రైవేట్ పాఠశాలలకు నిభంధనలు ఉన్నాయి. 25శాతం అర్హులైన పేదవారికి ఉచితంగా సీట్లు కేటాయించాలన్న నిభంధనలను గాలి వదిలివేశాయి. ఒక ఉన్నతాధికారి రెనివల్స్‌కు ఫీజు నియంత్రణకు ఫిర్యాదులు వస్తున్నపప్పటికి మామూలు పుచ్చుకుంటారనే ఆరోపణలు విద్యార్థి సంఘాలు, రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ క్లాసుల పేరుతో రాత్రి సమయాలలో కూడ విద్యా బోధన చేస్తున్నారని, విద్యార్థులతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై నంద్యాల డిప్యూటి డి.ఇ.ఓ, మహబూబ్ బేగ్ ను ప్రభాతవార్త వివరణ కోరగా నిభంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేసినట్లు సంభంధిత అధికారులతో మాదృష్టికి తెస్తే ఆపాఠశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ట్యూషన్ ఫీజు, కాషన్‌పీజు అనే అంశాలు జూనియర్, డిగ్రీ కళాశాలలకు మాత్రమే వర్తిస్తుందని, 10వ తరగతి వరకు నిర్వహించే ప్రైవేట్ పాఠశాలలకు ఒకటే ఫీజు ఉంటుందని , ఫీజుల వివరాల గురించి పాఠశాలలో నోటీసు బోర్డులో తప్పని సరిగా ఉంచాలని ప్రభుత్వం జారీ చేసిన జీఓలకు విరుద్దంగా హైకోర్టులో ప్రస్తుతం కొనసాగుతుందని అయినప్పటికి నిభంధనలు పాటించాల్సి ఉందని, ఎవరైన సంభంధిత పాఠశాలలపై ఫిర్యాదు ఇస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో తేదేపాలో చేరిక



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన 50 మంది యువకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీసీ స్వగృహంలో టీడీపీలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్వయంగా తేదేపా కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై పలుకూరు గ్రామంలోని 50 మంది యువకులు తేదేపాలో చేరడం జరిగిందన్నారు.తేదేపాలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి పెద్దపీట

**– డ్వాక్రా అక్కాచెల్లెమ్మల సంతోషమే సీఎం జగనన్న ధ్యేయం**

**– వైసీపీకి వెన్నుముఖ లాంటివారు మహిళలు – ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణంలోని పొదుపు భవనంలో నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా పథకం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి,నియోజకవర్గ వైసీపీ మహిళా నాయకురాలు కాటసాని మేధాశ్రీరెడ్డిలు ప్రారంభించారు.ముందుగా నాల్గవ విడత




వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా పొదుపు సంఘాల మహిళామణులతో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం 1504 పొదుపు సంఘాల మహిళలకు రూ.10,80,69,448ల మెగా చెక్కును పొదుపు సంఘాల మహిళలకు అందజేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నేతగా 3వేలకు పైగా కిలోమీటర్లు పాదయాత్రలో మహిళలకు ఇచ్చిన పొదుపు రుణమాఫీని నాలుగు విడతలుగా సంపూర్ణంగా రుణమాఫీ చేసిన ఏకైక రాజకీయ నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.ప్రజలకు ఏమైతే మాట ఇచ్చారో ఆ మాట తప్పకుండా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు వైసీపీ ప్రభుత్వంలో కులాలకు,మతాలకు,పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తుంటే కళ్లులేని కబోదిలా టీడీపీ నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని గ్రామాల్లో అభివృద్ధి చెందడంలేదని చెప్పడం హాస్యస్పదంగా ఉందని చెప్పారు.బీసీ జనార్ధన్‌రెడ్డి గెలిస్తే పట్టణంలో ఒక్కొక్కరికి రెండు సెంట్ల స్థలం చొప్పున అందిస్తానని మోసపూరిత హామీలతో బీసీ ఇందిరారెడ్డి ఇంటింటికి వెళ్లి చెప్పడం జరుగుతుందని ప్రభుత్వ స్థలం ఇవ్వాలంటనే అడ్డుపడుతున్న బీసీ జనార్ధన్‌రెడ్డి తాను కొని ఇవ్వగలడా అని ప్రశ్నించారు 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని,శాసనసభ్యునిగా తనను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శివరామయ్య,ఎంపిపి మానసవీణ,మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ,బనగానపల్లె జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిసుబ్బమ్మ,షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ ఉసేన్,మండల కో ఆప్షన్‌మెంబర్ అనిల్,వెలుగు ఏపీఎం తిరుపాల్‌రెడ్డి,వెలుగు సీసీలు,పొదుపు సంఘాల లీడర్లు,పొదుపు సంఘాల మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆదోని అభివృద్ధి చెందాలంటే..!

(మొదటి పేజీ తరువాయి ) :

విధంగా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తాహెర్‌వలి అధ్యక్షులుగా వేదిక మీదకు విద్యార్థి సంఘాలను, న్యాయవాదులు, మేధావులు, సామాన్యులను ఆదోని అభివృద్ధి కోరుకునే వారందరిని ఒక వేదికకు తీసుకొచ్చి సూచనలు,సలహాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో విద్యార్థి సంఘాలు, మేధావులు, న్యాయవాదులు పలువురు చెప్పిన అంశాలు ఎప్పుడు కూలిపోతుందో తెలియని పాత బ్రిడ్జి, సౌకర్యాల లేమితో మొదలైన డిగ్రీ కాలేజ్, 18సం॥లుగా పెండింగ్‌లో ఉన్న బైపాస్‌పై,ఆదోని ప్రజలకాంక్ష,ఆకాంక్ష అయిన టౌన్ ప్లానింగ్, నిరుద్యోగులకు ఉద్యోగాలు,చిన్నపాటి పరిశ్రమలు, ఆదోని పట్టణ,గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నివారించడం ఎలా,పట్టణంలో కనీస మౌలిక అవసరాల నిమిత్తం శౌచాలయాలు ఇలా పలు అనేక అంశాలపై ఆదోని అభివృద్ధి కోరుకునే వారందరు సూచనలు,వారి వారి అభిప్రాయాలు తెలుపగా జనసేన భాద్యుడు మల్లప్ప మాట్లాడుతూ ఇన్నేళ్లుగా ఆదోని అభివృద్ధికి ఎందుకు నోచుకోలేదు అనేది అందరికి తెలుసు,ఎప్పుడైతే ప్రజల్లో చైతన్యం ఏర్పడి, ప్రశ్నించేతత్వం మొదలవుతుందో అప్పుడే మన ఊరు, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని పిలుపునిచ్చారు. ప్రశ్నించేతత్వం నుంచి పుట్టిందే జనసేన పార్టీ నేడు పొత్తుల్లో భాగంగా అధిష్టానం నిర్ణయం మేరకు తెలుగుదేశం,జనసేన తరపున అభ్యర్థి ఎవరు బరిలో దిగిన ఈ క్రమంలో ఎన్నికల ముందే ఒక బాండ్ రాసిస్తాం ఈరోజు ఇక్కడ లేవనెత్తిన అంశాలన్నీ పొందుపరచి ఆదోనికే ఒక మేనిఫెస్టో తయారు చేస్తామన్నారు. పొత్తుల అభ్యర్థిని ఆదోని ప్రజలు ఆశీర్వదించి గెలిచిన దేవన్ మొదలు ఇప్పటిలా ఈ వైకాపా ప్రభుత్వం మసిపూసి మారేడుకాయ చేసిన విధంగా భూమి పూజలు,శంకుస్థాపనలులా కాకుండా వచ్చే ఐదేళ్లలో ఆదోని దశ,దిశ మార్చి భవిష్యత్తులో మన ఆదోని వాసులకు రెండో ముంబాయి అనే పేరుని కానుకగా ఇవ్వాలన్నదే మా జనసేన సిద్దాంతం అంటూ బలంగా తెలియజేశారు. జనసేన,టిడిపి కూటమి పై, గత 15ఏళ్లుగా పేదలకు జరుగుతున్నటువంటి అక్కసుపై,గతంలో రాష్ట్ర ప్రజలకు,ఆదోని వాసులకు ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై ప్రభాతవార్త సవివరంగా తెలియజేస్తూ గత 15ఏళ్లుగా సొంతగూటి కల పేదలకు కలగానే మిగిలిపోయిందనేది జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ ప్రభుత్వంలో 2009నుండి 2014మద్యన రూ.2100లు ప్రభుత్వానికి చెల్లిస్తే పేదలకు పట్టాలిస్తామని చెప్పి డబ్బులు కట్టించుకున్నారు వైఎస్ఆర్,ఆయన అకాల మరణంతో ఆ పట్టాలు ఇవ్వలేదు. 2014-19మద్యన తెలుగుదేశం హయాంలో వేల కోట్ల నిధులతో టిడ్కో ఇళ్ల నిర్మాణం సుమారు 70శాతంపైగా చేపట్టారు కానీ నాటి పాత పట్టాలు మాత్రం పేదలకు అందించలేదు,ఇక 2019-24 నేటివరకు నాటి బాబు హయాంలో 70శాతంపైగా నిర్మాణం పూర్తయిన టిడ్కో ఇళ్లను గాలికి వదిలేసి..?వేల కోట్లతో జగనన్న కాలనీలు అంటూ వేరే చోట కార్యరూపం దాల్చారు. ఈ లెక్కన చూస్తే ఈ 15ఏళ్ల కాలంలో రూ.2100 డిడి కట్టిన వాళ్లు,సుమారు 4750పైగా టిడ్కో ఇళ్లకు అప్లై చేసిన వాళ్లు,నేడు జగనన్న కాలనీలో 10వేలమంది పైగా లబ్ధిదారులు సుమారు 20వేల కుటుంబాలకు నేటికీ ఒక్కరికి కూడా పూర్తిగా ఒక్క ఇల్లు నిర్మాణం చేయలేనటువంటి ప్రభుత్వాలను చూస్తున్నాము రేపు మీ ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని మీరు బల్లగుద్ది చెబుతున్నారు ఒకవేళ మీ ప్రభుత్వమే వస్తే ఇప్పుడు ఇచ్చినటువంటి జగనన్న కాలనీ పరిస్థితి ఏమిటి,పై స్థలాల విషయంలో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కానీ..?తెలుగుదేశం ప్రభుత్వం కానీ..?నేడు వైకాపా ప్రభుత్వం కానీ..?వాళ్ల జేబులో ఇచ్చినటువంటి డబ్బులతో కొన్న స్థలాలు కాదు..?ఇది ప్రజాధనం..ఈ ప్రజాధనాన్ని పాలకులు వారి పెత్తనాల కోసం వారి యొక్క పేర్ల కోసం ఇలా నిర్వీర్యం చేస్తే ఎలా అని ప్రభాతవార్త ప్రభుత్వాల చిట్టా విప్పి కళ్లకు కట్టినట్లు మల్లప్పకు ప్రశ్నలు సంధించగా మల్లప్ప మాట్లాడుతూ నిజంగా ఈ విషయం చాలా మంచి సందేశమే, మా ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక మా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్,తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ప్రజాధనం ఏ ఒక్క రూపాయి నిర్వీర్యం చేయకుండ పేద ప్రజలందరికి తక్షణమే లబ్ధిదారులు నాటి నుండి నేటివరకు ఎంతమంది ఉన్నారో వారికి ఎక్కడెక్కడ స్థలాలు మంజూరయ్యాయో అక్కడే వారికి పక్కా ప్రణాళికతో ప్రజాధనాన్ని వృధా చేయకుండ అందచేస్తామన్నారు. పక్క రాష్ట్రమైన తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం ఏరకంగా పాత విధానాలను కొనసాగిస్తుందో అలాగే మన రాష్ట్రంలో కూడా జనసేన,టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త రకం రాజకీయానికి శ్రీకారం చుడతామని తెలిపారు. ఇక ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి తెదేపా నాయకులు శ్రీకాంత్‌రెడ్డి యువతనుద్దేశించి మాట్లాడుతూ దేశం బాగుండాలన్నా,రాష్ట్రం బాగుండాలన్నా, ఆదోని అభివృద్ధి చెందాలన్నా ప్రశ్నించే తత్వం మొదలవ్వాలన్నారు. ముఖ్యంగా యువత మేల్కోవాలని భగత్‌సింగ్‌ను,చెగువేరాను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చనిపోయిన గొర్రె మాంసం తిని కుక్కలు మృతి

**కొత్తపల్లి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త :** చనిపోయిన గొర్రె మాంసం తిని 30 కుక్కలు మృతి చెందిన సంఘటన మండలంలోని జడ్డువారిపల్లె గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతిచెందిన గొర్రె కళేబారాన్ని గ్రామ చివరలో వేశారు.గ్రామంలోని విధి కుక్కలు శనివారం రాత్రి ఆ మాంసం తిని నుంచి ఒక్కొక్కటిగా హఠత్తుగా మృతిచెందాయి.చనిపోయిన గొర్రె మాంసం విషమంగా మారడం వల్లనే కుక్కలు మృతిచెంది ఉండవచ్చని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మృతిచెందిన కుక్కల కళేబరాలను గ్రామ చివర బహిరంగ ప్రదేశాలలో గుట్టలుగా వేశారు.

# మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేద్దాం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైసీపీ సీనియర్ నాయకులు కొట్టముల్ల మహబూబ్ బాషా కోరారు. ఆదివారం కర్నూలు రూరల్ పసుపుల గ్రామంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మన కోసం మన సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్ 124 సార్లు బటన్ నొక్కి నేరుగా మన ఖాతాలోకి సంక్షేమ ఫలాలు అందించారని,మనం కూడ రెండు సార్లు బటన్‌నొక్కి ఆయనకు అండగా నిలుద్దామన్నారు. నవరత్నాలు అమలుచేస్తు ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేర్చారని రెండవసారి వైయస్ఆర్‌సీపీని అధికారంలోకి తేవడానికి శక్తివంచన లేకుండా కృషిచేయాలని కొట్టమళ్ల మహబూబ్‌బాషా కోరారు. ఈకార్యక్రమంలో మోహిద్దిన్‌బాష, నాగిరెడ్డి, రవికాంతుడు, హరిబాబు, హరిష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడలో కనిపించని అభివృద్ధి..

**– వీరంటేనే చిన్నచూపా..**

**మద్దికెర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అగ్రహారం,పెరవలి,బురుజుల గ్రామాల్లో సుమారు 30ఏళ్ల క్రితం దళిత కాలనీలు ఏర్పడ్డాయి ఆనాటి నుంచి నేటి దాక కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు లేక మట్టిరోడ్లపై మురికినీరు..మురికి నీరు ఆగిన గుంతల్లో పడుతూ లేస్తూ జీవనం సాగిస్తున్నామని కాలనీవాసులు వాపోయారు. గతంలో అనేకసార్లు నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవితో మొర పెట్టుకున్నప్పటికీ సమస్యలు విన్నారు తప్ప అభివృద్ధి చేసి చూపించలేకపోయారని దళిత కాలనీవాసులు వాపోతున్నారు. గత వారంలో పెరవలి గ్రామంలో ఎస్‌సి స్మశానవాటికలో కూడా పనికిరాని మట్టితో స్మశాన వాటికను అభివృద్ధి చేసిన ఘనత ఉన్నదని ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బాగానే ఉన్నా దళిత వాడల్లో అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉన్నదని పలువురు వాపోతున్నారు. ఎన్నికలలో మాత్రం దళితులు ఓట్లు దోచుకోవడానికి కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని అభివృద్ధి చేయమని అడిగితే దళితకాలనీ వైపు అసలు కన్నెత్తి కూడా చూడడం లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న అభివృద్ధి పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# జిల్లా వైసిపి సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా శేఖర్‌బాబు

**మద్దికెర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన శేఖర్‌బాబును వైసిపి పార్టీ కర్నూలు జిల్లా వైసిపి సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు ఆయన ఆదివారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకం గురించి ఈ పదవిని అప్పజెప్పిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చలో విజయవాడ జయప్రదం చేయండి

**పత్తికొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** స్కూల్ చీపర్స్ అండ్ చావెజర్స్ సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి తాలుక అధ్యక్షులు నెట్టికంటయ్య,చేతురుతురాల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కారన్న,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రయ్య,దూదేయకొండ ఎంపిటిసి వీరన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో చావెజర్స్ సంఘం నాయకురాలు సుంకమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చావెజర్ సంఘం ప్రతి ఒక్కరికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,ప్రభుత్వ గుర్తింపు పొందేలా చూడాలని,స్కూల్‌లో పనిభారం పెరగడం జరిగిందన్నారు. టాయిలెట్స్ క్లీనింగ్,స్కూల్ క్లీనింగ్ అనేక రకాలుగా స్కూల్ మెయిన్‌టైన్ చేస్తూ శుభ్రపరుస్తూ రోజుకు మూడుసార్లు టాయిలెట్స్ క్లీనింగ్,స్కూల్ క్లీనింగ్ పనిని పెంచడం జరిగిందని అలాగే అధికార పార్టీ ఒత్తిళ్లు తగ్గించాలని వివిధ డిమాండ్లతో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చలో విజయవాడ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు లచ్చిమిదేవి,అనిత,వర్కర్లు పాల్గొన్నారు.

# పెద్దతుంబళంలో కార్డెన్ సెర్చ్



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్పీ శివ నారాయణస్వామి పర్యవేక్షణలో కుప్పగల్, పెద్దతుంబళం గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా తాలుక సిఐ నిరంజన్‌రెడ్డి, పెద్దతుంబళం, ఇస్వి ఎస్ఐలు పీరయ్య, శ్రీనివాసులు,సిబ్బంది అనుమానితుల ఇళ్లల్లో సోదాలు జరుపగా పెద్దతుంబళం గ్రామానికి చెందిన నరసయ్య మరియు తిక్కయ్య అనే వ్యక్తుల ఇళ్లలో 102ప్యాకెట్ల కర్ణాటక టెట్రా ప్యాకెట్లు 90ఎంఎల్‌లను స్వాధీనం చేసుకుని వారిపై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు

**మద్దికెర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో డిపిఎపి కళ్యాణ మండపం నందు తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మండలంలో ఉన్నటువంటి క్లస్టర్ యూనిట్,బూత్ కన్వీనర్లు,ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఓటరు జాబితాపై అవకతవకలు, ప్రజలలో తెదేపా మేనిఫెస్టో ఏ విధంగా తీసుకెళ్లాలి,ప్రతి కార్యకర్త సైనికులుగా ఏ విధంగా పనిచేయాలి మీ యొక్క బూత్ లెవెల్ నందు ఉన్నటువంటి కుటుంబాల ఆర్థిక స్థితిగతులు,విద్యావిధానాలను తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు తెదేపా ప్రభుత్వం ఎప్పటికీ మీ వెంటే ఉంటుందని భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దికెర మండల టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గద్దం రామాంజనేయులు,ఎస్‌సి సెల్ విరోప,పెరవలి రామాంజనేయులు,అగ్రహారం శీను,బిఎన్‌పేట శేఖర్,మాస్టర్ టైలర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో టార్పాలిన్లు పంపిణి

**నంద్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:**



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి నంద్యాల బ్రాంచ్ అధ్వర్యంలో పేద కుటుంబాలకు టార్పిలిన్లు పంపిణి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో సలీంనగర్ ప్రాంతానికి చెందిన మాలాన్‌బి, షాహిదా, అస్మాలు తదితరులు గుడిసెల్లో నివసిస్తుండగా వర్షం వచ్చినప్పుడు నీరుకారుతూ తీవ్ర ఇబ్బందులు పడేవారు వీరికి రెడ్‌క్రాస్ సొసైటి అధ్వరంలో టార్పిలిన్లు పంపిణి చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పేద కుటుంబాల వారికి రెడ్‌క్రాస్ సొసైటి చేస్తున్న సేవలు ఎనలేనివని వారి సేవలు మరింత విస్తృతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాషా, కోశాధికారి నాగేశ్వర్‌రావు, మండల చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సుహెల్, మండల కోశాధికారి డా.సంజీవ్, కౌన్సిలర్ బాసిద్, స్థానిక నాయకులు అదిల్, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీ నాయకుల సమావేశం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గ పరిధిలో కల్లూరు 15వ వార్డులో బిజెపి మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 9,10,11 తేదిల్లో ఏవరికి నిర్ణయించి బూత్‌లలో వాళ్లు అంగన్‌వాడీ సెంటర్లు, స్కూల్స్, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన లబ్దిదారులను, ఓటర్ లిస్టులను పరిశీలించి అందరిని కలువాలని నిర్ణయించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎస్ నాగరాజు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్‌రెడ్డి, కొట్టి చిన్నయ్య, గంగాదర్, రమణ, ఓబిసి మోర్చా జిల్లా వైస్ ప్రసిడెంట్ శారదా తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకై స్థలం చూపాలని వినతి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి04, ప్రభాతవార ;** ఆదోని పట్టణశివారులోని ఆస్పరి బైపాస్ రోడ్డులో సర్కిల్‌లో ఏకల్య విగ్రహం ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సమకరించి స్థలం చూపాలని ఆదివారం నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఒక మంచి కార్యక్రమానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడు మీకు ఉంటుందని చెప్పారు. నమ్మకానికి మారుపేరు ఏకలవ్యుడు అని, ఏకలవ్యుడు విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ మేరకు రాయలసీమ రీజనల్ ఇన్‌చార్జి ఎరుకుల సూర్య, కర్నూలను జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ రాయలసీమలో గిరిజనుల వెనుకబాటును గుర్తించి గిరిజన బిడ్డలను ఆర్థికంగా ఎదుగుదలకు సహకరించిన వారికే రాయలసీమ జిల్లాల్లో పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఫెడరేషన్ సభ్యులు ఎరుకల రాముడు, మారేష్, ఆదోని మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎరుకల రమేష్, నగేష్, రంగన్న, వెంకటేష్, మణికంఠ, రఘు, సంజన్న, కోసిగి లక్ష్మన్న, ఎరుకువల కామన్న, తాయన్న, రావు, నగేష్, మారెన్న, రవి, రాజా, చిన్నరంగన్న, నాగన్న, ఎన్‌టీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన 15 కుటుంబాలు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి04, ప్రభాతవార్త;** బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం 15 కుటుంబాలు పార్టీలోకి చేరాయి. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నీలకంట అధ్యఓతన బీజేపీ తీర్థం పుచ్చుకున్ననరు. వారికి పార్టీ జెండాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరినట్లు చెప్పారు. ఓబీసీ మోర్చా జాతీయ కార్యదర్శి పార్థసారథి, కర్నూలు జిల్లా పబ్రారి అకంల్‌రెడ్డి, ఎన్నికల మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి ఎల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి విజయకృష్ణ, పట్టణాధ్యక్షులు జిందే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు.

# ఎపిట్రాన్స్‌కో మరమ్మత్తుల పనులో.. అవినీతి ఎంత..!?

**: కనిపించని కాంట్రాక్టర్ వివరాలు అడిగితే ఒకరిపై ఒకరు సాకు**

**: ఆత్మకూరు కేవి విద్యుత్ ఉపకేంద్రం 132-33 కేవి సబ్ స్టేషన్‌లో పనులు**



**ఆత్మకూరు ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖ సబ్‌స్టేషన్‌లలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వైసిపి ప్రభుత్వం టెండర్ రూపంలో లక్షలో బడ్జెట్‌ను కేటాయించింది. అయితే ఈ నిధులు ఖర్చు చేసేందుకు కాంట్రాక్టర్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు కేవి.విద్యుత్ ఉప కేంద్రం 132-33 కేవి సబ్ స్టేషన్‌లలో మరమ్మత్తుల పనులు గత నెల రోజుల నుంచి కొనసాగుతున్నాయి. బడ్జెట్ విషయానికి వస్తే లెక్కలు చెప్పని విదంగా పనులను కొనసాగిస్తున్నారు. ఎపి ట్రాన్స్‌కో మరమ్మత్తుల పనులో అవినీతి జరిగిందా లేదా అనే విషయాలు అడిగి తెలుసుకునేందుకు వెళ్లితే పట్టించుకునే నాదుడే కరవైయ్యారు. ఒకవైపు పనులు జరుగుతున్నప్పటికి అధికారుల పర్యవేక్షణ లోపాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు కాంట్రక్టార్ చేపట్టిన అభివృద్ధి పనులో సబ్ స్టేషన్‌లో కార్యాలయం చట్టు కాంపౌండ్ నిర్మాణ పనులు, సబ్ స్టేషన్‌లో బెడ్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. అయితే ఏ సబ్ స్టేషన్ ఎంత నిధులు మంజూరు అయ్యాయని వివరాలు అడిగితే అక్కడ పనులు మాత్రమే జరుగుతున్నాయే తప్పా వివరాలు చెప్పే నాదుడే కరవైయ్యారు. నాణ్యత పరిణామాలతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు విద్యుత్ స్టేషన్‌లలో జరుగుతున్న నేపధ్యంలో కేవలం కూలీల ప్రాణాలతో చలగాటం ఆడే విదంగా పనులను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం బడ్జెట్ వివరాలు మీడియాకు చెప్పకుండానే లోగుట్టుగా వేసిన టెండరులలో అధికారుల వాట, కాంట్రాక్టర్ల వాట ఎంత ఉంది అనేది ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వం నుంచి ఒక అభివృద్ధి పని చేపట్టాలంటే టెండర్ రూపంలో లక్షలో నిధులు ఖర్చు చేస్తున్నారు. విద్యుత్‌శాఖలో జరిగే అభివృద్ధి పనులపై ఒక వైపు అధికారులు, మరో వైపు కాంట్రాక్టర్లు కుమ్మకై ఏ పనిచేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. లక్షలో చేస్తున్న లభివృద్ధి పనులపై నిఘా ఉంచాల్సిన పర్యవేక్షణ విద్యుత్‌శాఖ ఇంజనీర్ విభాగానికి ఉన్నప్పటికి అక్కడ జరుగుతున్న మరమ్మత్తుల పనుల దగ్గర మెటిరియల్ సరఫరా చేసే సబ్ కాంట్రాక్టర్‌రే అక్కడ పర్యవేక్షణ చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ఎపి విద్యుత్‌శాఖ ఆత్మకూరు ఉప కేంద్రం అధికారులను ప్రభాతవార్త వివరణ కోరేందుకు కాంట్రాక్టర్లను ప్రయత్నించగా అసలు కాంట్రాక్టర్‌లు పనులు చేస్తున్నారా లేక అధికారులే చేస్తున్నారా అనే విషయం బయటికి పోక్కడం లేదు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి నిజ నిజలాను వెలుగులోకి రావాల్సి ఉంది. దీనిపై ఇప్పటికైన కాంట్రాక్టర్‌లు స్పందించారా అధికారులు స్పందిస్తారా వేచి చూద్దాం

# ఉపాధ్యాయులను మోసగించిన ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరలో ఉన్నాయి

**– మాట తప్పారు-మడిమతిప్పారు : ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




**నంద్యాల విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః** ఉద్యోగులను, ఉపాధ్యాయు లను ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని ఉపాధ్యాయులను మోసగించిన ఈప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని తగిన సమయంలో బుద్దిచెబుతామని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న పేర్కొన్నారు. ఆదివారం నంద్యాలలోని ఎస్టీయు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాంబేగ్, మౌలాలిల అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ఎస్టీయు ఉపాధ్యక్షులు ఈపూరి వెంకట గోపాలకృష్ణ, సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్, రాష్ట్ర సాంకేతిక కార్యదర్శి గిరిబోయిన నాగేంద్ర కుమార్, గోకారి, వెంకటరామిరెడ్డి, సుబ్బరాయుడు, శివశంకర్, ప్రసాద్‌రెడ్డి, శివప్రసాద్‌లు పాల్గొని ప్రసంగించారు. కడప జిల్లా నాయకులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బాల గంగిరెడ్డి ఎన్నికల పరిశీలకులుగా కొనసాగారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు రూ.30 వేల కోట్లు ప్రభుత్వం బాకీపడిందని వీటిని ఇవ్వకపోతే రాబోయే సాధారణ ఎన్నికల్లో మా సత్తా చూపిస్తామని తెలిపారు. జాతీయ విద్యావిధానం పేరుతో పాఠశాల విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని 3,4,5 తరగతులను హైస్కూల్స్‌లో విలీనంతో 9 వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని అరోపించారు. 12వ పిఆర్సీ కమిషనర్ మన్మోహన్‌సింగ్ ఎక్కడ ఉన్నారో తెలియదని కమిషన్ పనిచేస్తుందా, లేదా తెలపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలను విభజించి పాలిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్య క్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేకతలో జగన్ కొట్టుకుపోవడం ఖాయం

**– టిడిపి నాయోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి**

**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న జగన్ ప్రజా సునామీలోకొట్టుకుపోవడం ఖాయమని మాజీ కెడిసిసి ఛైర్మెన్ రామిరెడ్డి తనయులు,టిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న తమ స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రా..కదలిరా సభలకు ఎనలేని ప్రజాదరణ రావడంతో జగన్ గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయన్నారు. రాష్ట్ర,అభివృద్ధిని,ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన జగన్‌కు ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెబుతారన్నారు. యుద్ధానికి ముందే మీరు ఓట మిని ఒప్పుకున్నట్లు తెలిపారు. సొంతపార్టీ ఎంఎల్ఏలకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని పెత్తందారుడిగా వ్యవహరిస్తున్నావని విమర్శించారు. ప్రతి సంవత ్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమయ్యాడన్నారు. కాబట్టి రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి మిమ్ములను నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ కార ్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడు యం.పి.డి.ఓ.గా సయ్యద్ ఉమర్

**వెలుగోడు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** వెలుగోడు మండల అభివృద్ధికారిగా ప్రస్తుతం అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా కొనసాగుతున్న సయ్యద్ ఉమర్ నియమితులయ్యారు. ఎన్నికల సంధర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి 35 మందిని అనంతపూర్ జిల్లాకు, ఏడుగురిని కడప జిల్లాకు బదిలీ అయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు 40 మంది కడప జిల్లా నుండి,ఏడు మంది అనంతపురం జిల్లా నుండి రావడం జరిగింది. వారిని జిల్లా ఉన్నతాధికారులు వివిధ మండలాలకు నియమించారు. వెలుగోడు యం.పి.డి.ఓ.గా అదనపు భాధ్యతలు నిర్వహిస్తూన్న ఏ.ఓ. సయ్యద్ ఉమర్‌ను యధావిధిగా కొనసాగనున్నారు.



# భారీగా తెలంగాణ లిక్కర్ పట్టివేత

**నందికొట్కూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అల్లూరు బ్రిడ్జి వద్ద అక్రమంగా తరలిస్తున్న తెలంగాణ లిక్కర్‌ను పట్టుకున్నట్లుగా ఎస్సై నాగార్జున తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మురంగా చేస్తున్నామని, ఆదివారం లిక్కర్ తరలిస్తున్నారనే సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్ళి కాపుకాస్తుండగా వడ్డె రంగన్న, ఈడిగ శివకుమార్‌గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు రెండు బైకుల్లో వస్తుండగా వారిని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 75 తెలంగాఆణ లిక్కర్ బాటిళ్ళు దొరికాయని, మద్యంతో పాటు రెండు బైకులను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి వారిని అరెస్టు చేసి ఇద్దరిపై రెండు కేసులు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు. ఎవరైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి లిక్కర్ తరలించి అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, పలుమార్లు కేసుల్లో పట్టుబడిన వారిపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పీడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# శ్రీసుంకులా పరమేశ్వరీదేవి దేవస్థానం పాలకమండలికి దరఖాస్తుల ఆహ్వానం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** పట్టణంలో వెలసియున్న శ్రీసుంకులాపరమేశ్వరీ దేవి దేవస్థానమునకు ధర్మకర్తలుగా నియమించేందుకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఆసక్తి కలిగిన అభ్యర్థులు హిందు మతస్తులై కలిగి వుండి 30 ఏళ్ళు దాటిన వారు ధరఖాస్తు చేసుకోవాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.డి.వెంకటరమణ తెలిపారు. అభ్యర్థులు 20.02.2024 తేదీ సాయంత్రం 5గంటలలోపు జిల్లా దేవదాయ శాఖాధికారి దేవదాయశాఖ, రైతునగర్,నంద్యాలలో దరఖాస్తు అందజేయాలని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఎనిమిది ఉంటారని వారిలో యస్.సి.మహిళ(1), యస్.టి.మహిళ(1), బీసి మహిళ(1), నాయిబ్రాహ్మణ పురుషుడు(1), ఓ.సి.మహిళ(1), ఓ.సి.పురుషులు (3)తో ధర్మకర్త మండలి ఉంటుందని ఆయన తెలిపారు.

# డి.టి.యఫ్.రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** ఈ నెల 10 నుండి 11వరకు విశాఖపట్టణంలో జరిగే డి.టి.యఫ్. రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా అధ్యక్షులు ఆంజినేయులు తెలిపారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో డి.టి.యఫ్.రజతోత్సవ మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సంధర్బంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాఆష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నంఏసేపు మాట్లాడుతు డి.టి.యఫ్. గత 25ఏళ్లుగా ఉపాధ్యాయ సమస్యల పరిఆ్కరించడానికి కృషి చేస్తున్నదని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీలోనూ అఖిల భారత విద్యాహక్కు వేదిక లోనూ పనిచేస్తూ ఉందని ఆయన తెలిపారు. రజతోత్సవ మహసభలకు ప్రముఖ ప్రొఫెసర్లు హాజరవుతారని పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని కావున అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల డిటియఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల మండలంలో టీడీపీకి ఎదురుదెబ్బ

**– వైసీపీలో చేరిన హనుమంతుగుండం వాసులు**

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలో తెలుగుదేశం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదివారం మండలంలోని హనుమంతుగుండం గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకుడు సత్తిగారి మురళీకృష్ణారెడ్డి ఆ పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బనగానపల్లె ఎమ్మెల్యే ్య కాటసాని రామిరెడ్డి హనుమంతుగుండం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులకు వైసీపీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. హనుమంతుగుండం గ్రామానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి,ఉసేన్‌పీరా,గంగరాజు,పుల్లయ్య తదితరులు ఎమ్మెల్యే ్య కాటసాని సమక్షంలో మాజీ సొసైటీ చైర్మన్ హనుమంతుగుండం సత్తిగారి రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ్య మాట్లాడుతూ హనుమంతుగుండం గ్రామానికి చెందిన యువ నాయకుడు సత్తిగారి మురళీకృష్ణారెడ్డి పార్టీలో చేరడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. హనుమంతుగుండం,ఎర్రగుడి,బి ఉప్పలూరు,నాగిశెట్టిపల్లె గ్రామాల్లో వైసీపీకి మరింత బలం పెరిగినట్లు అయిందన్నారు. పార్టీలో చేరిన వారందరికి సముచిత స్థానం కల్పించి వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉప్పలూరు కృష్ణారెడ్డి,నాగిశెట్టిపల్లె సర్పంచ్ ఈశ్వరయ్య, కోటపాడు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# పుల్లాపురం గ్రామప్రజల నీటి కష్టాలు తీరినట్టే

**– గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్**

**దేవనకొండ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని మజార గ్రామమైన పుల్లాపురానికి తాగునీటి సమస్య ఉండడంతో ఆదివారం బోరు వేయగా పుష్కలంగా తాగునీరు పడినట్లు సర్పంచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను 2021లో సర్పంచ్ అయినప్పటి నుండి ఆ గ్రామానికి ఎట్టి పరిస్థితుల్లో ఎప్పటినుండో ఉన్న మంచినీటి సమస్యను తీర్చాలనే ఒక దృఢసంకల్పంతో పట్టు వీడని విక్రమార్కుడిలా మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో 4సార్లు బోర్లు వేయించినా చుక్క నీరు కూడా పడలేదన్నారు. మంచినీటి సమస్యను ఎలాగైనా తీర్చాలని నిర్ణయించుకుని ఇప్పుడు పంచాయతీ నిధులతో బోరు వేయించినట్లు తెలిపారు. బోరు వేయగా ఇంచున్నర నీరు పడడంతో పుల్లాపురం గ్రామ ప్రజల నీటి కష్టాలు తీరనున్నాయని సర్పంచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరెడ్డి,కేశవరెడ్డి,సురేష్,భాషా, నాగన్న,యేసేపు తదితరులున్నారు.

# నేడు ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు

**దేవనకొండ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** ఆలూరు టిడిపి ఇంచార్ ్జ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు నేడు దేవనకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్ ్జలకు,యూనిట్ ఇంచార్ ్జలకు, బూత్ కన్వినర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు జరుగుతున్నట్లు టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. కావున క్లస్టర్ యూనిట్,బూత్ ఇంచార్ ్జలతో పాటు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరారు.

# దైవానుగ్రహణము లేనిది ఏదీ సఫలం కాదు

**నంద్యాల, ఫిబ్రవరి 4,ప్రభాతవార్తప్రతినిధి :** మనలో ఎంతో సామర్థ ్యం ఉన్న దైవము అనుగ్రహము లేనిది ఏదీ సఫలము కాదని బిజెపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మధు అన్నారు. అదివారము స్థానిక అర్యవైశ్యుల అహ్వానము మేరకు కన్యకాపరమేశ్వరీ అలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమంలో అబిరుచి మదు పాల్గొని పూజలు చేశారు ఈసందర్బముగా అయనమాట్లాడుతూ నాయకుడికి ఎంత ప్రజాదరణ ఉన్న దైవానుగ్రహము లేనిది ఏదీ సఫలం కాదని చెప్పారు.



# విశ్వహిందూ పరిషత్ ధర్మరక్ష నిధికి ఎమ్మెల్యే కాటసాని విరాళం

**బనగానపల్లె,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డి స్వగృహంలో విశ్వహిందూ పరిషత్ ధర్మరక్ష నిధి కొరకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రూ.15వేలు సమర్పించడం జరిగింది. ఈ ధర్మరక్ష నిధి ప్రతి సంవత్స రం దేశవ్యాప్తంగా జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. ధర్మరక్ష నిధికి విరాళం అందించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష,కార్యదర్శులు,సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు వై.ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి,బనగానపల్లె ప్రఖండ కార్యదర్శి గెలగాని ఓబుళరెడ్డి,అధ ్యక్షులు వడిశల రమణారెడ్డి,సహ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి,మాదిరెడ్డి,విశ్వనాథరెడ్డి,జిల్లా సామాజిక సమరశిత ప్రముఖ్ నాగరాజు,సాధుల శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సైకో నియంత పాలన కొనసాగుతుంది

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః** రాష్ట్రంలో సైకో నియంత పాలన కొనసాగుతుందని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్ పేర్కొన్నారు. శనివారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం ముజఫర్‌నగర్ 32వ వార్డు ఇన్‌చార్జ్ బి సుధాకర్ మిత్ర బృందం అధ్వర్యంలో జనసేన పార్టీ జెండావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతా సురేష్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి సిద్ధం అనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని దేనికి సిద్ధమని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి సిద్ధం కాకముందే కర్నూలు పార్లమెంటు సభ్యుడు రాజీనామా చేసి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పరదాల చాటున తిరిగే వ్యక్తివి సిద్ధం అని అంటుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కార్యకర్తలు, నాయకులు సంసిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ వీర మహిళ ప్రాంతీయ కమిటీ కో-ఆర్డినేటర్ హసినా బేగం, మంజునాథ్, షబ్బీర్, సతీష్ నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.



# బిసిల ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి

**–మోసాలకు, కమిషన్లకు కెరాఫ్ అడ్రస్ శిల్పా**

**–టిడిపి హాయంలో రూ.1500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి**

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః** బీసీల ద్రోహి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుడ్డా రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా మండల, గ్రామ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం జయహోబీసీ కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా బుడ్డా మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ ్, ఎస్టీ, మైనార్టీ కులాలను వైసీపీ పార్టీ అణగదొక్కిందని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బిసి కులాలకు 36 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బిసిల అభివృద్ధికి తోడ్పడిందని, అదరణ పథకం ద్వారా అన్ని కులవృత్తులవారికి పరికరాలు అందించి చేదోడు వాదోడుగా నిలిచిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిసిలను అన్నివిధాలుగా మోసం చేసిందని వారికి అందాల్సిన పథకాలు, ప్రయోజనాలు అందడం లేదని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగుయువత ఉపాధ్యక్షుడు బోధనం మల్లేశ్వర్‌రెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, భరధ్వాజశర్మ, సర్పంచ్ యలగల రామచంద్రుడు, తాటికొండ బుగ్గరాముడు, మదన్‌భూపాల్, వైవి సుబ్బారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ లింగారెడ్డి, యలగల తిరుపాలు,చాంద్‌బాషా, జగదీశ్వర్‌గౌడ్, మహేష్‌రెడ్డి, సుబ్బరాయుడు, పరమటూరు శేఖర్, జనసేన మండల అధ్యక్షులు సురేష్, వెంగల్‌రెడ్డిపేట శ్రీనివాసులు, సాయిబాబా రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మనోహర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యకు పరిష్కార మార్గం

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైచిగేరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ కొండాపురం గ్రామంలో సాయిబాబా దేవాలయం ఎదురుగా సాయిసామ్రాజ్య కాలనీవాసులు గత 8సం॥ల నుండి ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పరిష్కార మార్గం చూపారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎస్ కొండాపురంలో సాయిబాబా దేవాలయం ఎదురుగా నివస్తున్న కాలనీవాసులకు తాగునీటి పైప్‌లైన్ వేసి తాగునీరు అందించాలని బైచిగేరి గ్రామ సర్పంచ్ మాధవకు తెలపడంతో ఆదివారం సర్పంచ్ మాధవ జెసిబితో నూతన తాగునీటి కొళాయి కనెక్షన్ వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,సర్పంచ్ మాధవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాధవ మాట్లాడుతూ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సహకారంతో సాయిబాబా దేవాలయం ఎదురుగా నివసిస్తున్న ప్రజలకు తాగునీటి కొళాయి కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధే తమ ధ్యేయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైకాపా పార్టీని ఆదరించి ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యేగా సాయిప్రసాద్‌రెడ్డి, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిలను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి,తిక్కన్న,గోపాల్,ఆచారి,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# రచ్చుమర్రిలో జనసేన జెండా ఆవిష్కరణ

**రచ్చుమర్రి(మంత్రాలయం),ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మణ,మండల నాయకులు యేసేబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టిడిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్,టిడిపి అధినేత చంద్రబాబులు త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తారన్నారు. రెండు పార్టీలలో ఎవరికి సీట్లు ఇచ్చినా ఇరుపార్టీల నాయకులు,కార్యకర్తలు కలిసి పనిచేసి ప్రభుత్వం స్థాపించేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పార్టీ బలోపేతానికి చర్యలు చేపడతామన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో తీవ్రంగా విఫలమయ్యిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, రమేష్,వీరారెడ్డి, వీరేష్,రాజు, రవిచంద్ర, నరసింహులు, టిడిపి నాయకులు ఈరప్ప, నారాయణ, నాగేంద్ర, రామాంజినేయులు, బొజ్జప్ప, చిదానంద తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటక మద్యం స్వాధీనం

**– స్కూటర్ సీజ్ చేసిన పోలీసులు – నిందితుడికి రిమాండ్**

**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన కట్టుబడి మైనుసాహెబ్ అనేవ్యక్తి స్కూటర్‌పై కర్ణాటక నుండి మాధవరం చెక్‌పోస్ట్ మీదుగా మద్యాన్ని తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నామన్నారు. ఈ వ్యక్తి వద్దనుండి 5 బాకు ్సల మద్యం సుమారు 480 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ వ్యక్తిపై కేసు నమోదుదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరివెంట సిబ్బంది భాస్కర్,వీరాంజినేయులు సెబ్ హెడ్ కానిస్టేబుల్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంబాలపాడు గ్రామానికి చెందిన హరిజన లాలప్ప(38) అనే వ్యక్తి శనివారం రోజు రాత్రి గుండెపోటుతో మరణించినాడు. భార్య,ఇద్దరు కూతుళ్లు,కుమారుడు ఉన్నారు. ఈయన మరణవార్త తెలిసిన వెంటనే ఆయనతో పాటు పదవ తరగతి వరకు చ దువుకున్న 2002-03బ్యాచ్‌కు చెందినపూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వారి ఇంటి వద్దకు వెళ్లి మృతుని మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ 30వేల ఆర్థిక సహాయం అందజేశారు. తమతో పాటు చదువుకున్న ఆనాటి అనుభవాలను చర్చించుకున్నారు. ఉపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి,శివశంకరయ్య,సుబ్బరాయుడు రిటైర్డువార్డన్ వెంకటరావు,మిత్రులు రవికుమార్,రంగస్వామి, సుధాకర్‌శెట్టి,రూపాలక్ష్మి, లింగేశ్వరి,ఆశ,లలిత, పుండరీకుడు,చంద్రశేఖర్,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్లాట్ పరీక్షల్లో నందికొట్కూరు విద్యార్థిని ప్రతిభ

**నందికొట్కూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** ఇటవలే కర్ణాటకలో జరిగిన క్లాట్ పరీక్షల్లో నందికొట్కూరుకు చెందిన మోక్షశ్రీ రాష్ట్రస్తాయి ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటింది. మోక్షశ్రీకి ఆదివారం కళాశాల యాజమాన్యం బెంగుళూరులో మొమెంటోను మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. మోక్షశ్రీ తండ్రి రాంభూపాల్ రిపోర్టర్ కాగా తల్లి రెవెన్యూ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. విద్యార్థినిని పలువురు అభినంధించారు.



# మసీదు నిర్మాణానికి రామిరెడ్డి తనయుల విరాళం

**-రూ.25,000 నగదు అందజేత**

**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** కౌతాళం మండలం లింగాలదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిరా ్మణానికి మాజీ కెడిసిసి ఛైర్మెన్ రామిరెడ్డి తనయులు,టిడిపి నియోజకవర్గనాయకులు రాఘవేంద్రరెడ్డి,రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డిలు ఆదివారం రూ.25,000 నగదును విరాళంగా అందజేశారు. మాధవరంలోని తమ స్వగృహంలో రఘునాథ్‌రెడ్డి చేతులమీదుగా ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఏ అవసరం ఉన్నా తమను సంప్రదించవచ్చన్నారు. తమ శక్తిమేరకు సహాయ,సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందప్ప,వెంకటేష్,చెన్నబసవ తదితరులు పాల్గొన్నారు.

# 8న ఆశావర్కర్లు ఛలో విజయవాడ

**నందికొట్కూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీన తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు కె.బాస్కర్‌రెడ్డి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు పిలుపు నిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో బ్రాహ్మణకొట్కూరు హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ మనోజ్‌కుమార్‌కు అనుమతి లెటర్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఆశా వర్కర్ల కనీస వేతనాలు, పని భారాన్ని తగ్గించాలని,ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్ గ్రూప్ ఇన్సూ రెన్స్‌సౌకర్యం, ఒక్షేమ పథకలుఅమలు చేయాలని, ఆశా వర్కర్ల నియామకంలో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు చేపట్టాలని తదితర డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఛలో విజయవాడను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రూరల్ కార్యదర్శి నాగన్న, ఉమాభారతి, శ్రీలత, మహాలక్ష్మి, వెంకటలక్ష్మి, విజయ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# చిత్రకారుడు దేశెట్టి శ్రీనుకు గౌరవ డాక్టరేట్

**నందికొట్కూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** పట్టణంలో దాదాపు 30 సంవత్సరాలుగా ప్రముఖ చిత్రకారుడుగా, సంఘ సేవకులుగా గుర్తింపు పొందిన దేశెట్టి శ్రీనువాసులకు యునైటెడ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటి వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం ఘనంగా సన్మానించారు. దేశెట్టి శ్రీను చిత్రకారుడుగా, డ్రాయింగ్ మాస్టర్‌గా రాణిస్తూ వేల మంది చిన్నారులకు శిక్షణ ఇస్తూ వారు జాతీయ స్థాయిలో గోల్డు, ఇల్వర్ మెడల్స్ సాధించేలా వారిని తీర్చిదిద్ది ఎన్నో ప్రశంశలు అందుకున్న చిత్రకారుడుగా పేరు పొందారు. అంతేకాక పట్టణంలో అనాధలకు సేవలు అంధించడమే కాక కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించి యునైటెడ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ వారు తమిళనాడు లోని సౌత్ ఇండియా పాండిచ్చేరిలో జరిగిన మహాసభ సదస్సులో దేశెట్టికి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్శిటీల ప్రొఫెసర్స్ గోపికన్న సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. డాక్టరేట్ పొంది ఆదివారం నందికొట్కూరుకు చేరుకున్న దేశెట్టిని పట్టణంలోని పలువురు అభినంధించి ఘన స్వాగతం పలికారు.




**శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం**

శ్రీశైలం -518101, నంద్యాల జిల్లా.

ఇ-ప్రోక్యూర్ మెంట్ టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.హెచ్2/4563/2023 తేది : 29.01.2024

శ్రీశైల దేవస్థానము ఉచిత అల్లోపతి వైద్యాశాలకు అవసరమైన మందులు రెండు సంవత్సరముల కాలపరిమితికి సరఫరా చేయుటకు ఇ-ప్రోక్యూర్ మెంట్ స్వల్ప కాలిక టెండర్లు పిలువడమైనది. మిగతా వివరములకు తేది :05.02.2024 నుండి ఇ-ప్రోక్యూర్ మెంట్ వెబ్ సైట్ www.apeprocurement.gov.in మరియు https://tender.apeprocurement.gov.in నందు మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారి ఫోన్ నెం. 9490275666 ద్వారా తెలుసుకోనవచ్చును.

డి. పెద్దిరాజు

డిప్యూటి కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

# ఎన్నికల హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్

- రాష్ట్రంలో రూ.25,570కోట్లు మహిళల ఖాతాల్లో
- బనగానపల్లె నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధికంగా రూ.113కోట్లు
- మెగా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి వైఎస్సార్ ఆసరా,స్త్రీ నిధి మెగా చెక్కులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మహిళలే మహారాణులని ప్రభుత్వ పథకాలన్ని మహిళల పేరుపైనే ఇచ్చిన ఘనత సీఎం జగనన్నదని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ ఆసరా పథకం కింద రూ. 25,570కోట్ల నిధులను మహిళలకు అందించడం జరిగిందన్నారు. ఇందులో బనగానపల్లె నియోజకవర్గానికే రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 113. 34కోట్లు నిధులు మహిళల ఖాతాల్లో జమ కావడం జరిగిందని పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలానికి సంబంధించి 915 పొదుపు గ్రూప్‌లకు రూ. 28కోట్లు నిధులు విడుదలైనట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్ని కష్టాలు వచ్చినా మహిళ అభ్యున్నతి కోసం వైఎస్సార్ ఆసరా పథకాన్ని నాలుగు విడతలుగా కొనసాగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే బనగానపల్లె నియోజకవర్గానికి అత్యధికంగా ఆసరా నిధులు రావడానికి కృషిచేసిన నియోజకవర్గ వెలుగు పథకం అధికారులను, ఆయా గ్రామాల పొదుపు గ్రూప్ మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశాడని జగనన్న మాత్రం మహిళలకు ఇచ్చిన హామీ మేరకు నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు తిరిగి మళ్లీ ప్రజల ముందుకు మోసం చేయడానికి వస్తున్నారని బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. చంద్రబాబును నమ్మితే మరోసారి మోసపోవాల్సిన పరిస్థితి ఉంటుందని మహిళలను హెచ్చరించారు. వారు అధికారంలో ఉండగా ఏ పథకాన్ని ప్రజలకు అందించకపోగా ఇప్పుడు మాత్రం తాము పథకాలను అందిస్తామంటూ అబద్దాలను చెబుతున్నారని విమర్శించారు. మహిళలు మోసపోతే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆగిపోతాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హెచ్చరించారు. గత ఐదేళ్లగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీ కోసం బటన్ నొక్కి మీ ఖాతాల్లోకి సంక్షేమ నిధులు వేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి మీరు ఓటు బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తు స్పీడ్‌గా తిరిగేలా చేయాలని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు సంతోషంగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లో విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఆరోగ్య సురక్ష కార్య క్రమంతో ప్రజల ఆరోగ్యాలను రక్షించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటువేసి టీడీపీని నామరూపాలు లేకుండా చేయాలని మహిళలు తలుచుకుంటేనే ఇది సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సాయికృష్ణ, వెలుగు ఏపీఎం తిరుపాల్‌రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మునీశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్తిగారి రామిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, బిగాల వెంకట సుబ్బయ్య, వైస్ ఎంపిపి ఉప్పలూరు కృష్ణారెడ్డి, నందిపాడు, నాగిశెట్టిపల్లె సర్పంచ్‌లు గురివిరెడ్డి, ఈశ్వరయ్య, గొర్విమానుపల్లె సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ నేత బోయ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి నేత్రాలను దానం చేసిన తనయులు



**బేతంచెర్ల, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** పట్టణంలోని బయటిపేటకు చెందిన రాములమ్మ(86) అనారోగ్యంతో మరణించగా ఆమె తనయులు ఆదివారం నేత్రాలను దానం చేశారు. తన తల్లి నేత్రాలు వృధా కాకుండా మరో ఇద్దరి అంధులకు చూపునివ్వాలనే ఆలోచనతో నేత్రాలను దానం చేసే విషయం లైఫ్ యువనేత్ర సభ్యులకు తెలియజేశారు. దీంతో నంద్యాల నేత్ర సేకరణ నిపుణులు శ్రీకాంత్ మృతురాలి నేత్రాలను సేకరించడం జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యులు శంకరయ్య, రంగస్వామి ఆమె నేత్రాలను దానం చేసేందుకు ముందుకు రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. వారితోపాటు లైఫ్ యువనేత్ర సభ్యులు అక్బర్, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డిలు ఉన్నారు.

## కంచే.. చేను మేస్తే..!?

### : పట్టపగలే యద్దేశ్చంగా ఎర్రబంగారం తరలింపు



**నంద్యాల, పిబ్రవరి 4, ప్రభాతవార్తప్రతినిధి** పొలంలోని పంటను దొంగలు దొంగిలించకుండా పశువులు మేయకుండా కంచే వేస్తారుఎందుకంటే అది పంట పొలానికి రక్షణ ఉంటుందిదని కాని అదే కంచే పొలాని గుట్టు చప్పుడు కాకుండా మేస్తే ఎలా ఉంటుందో దేవుడికే తెలియాలి రక్షణ ఉంటాడని అనుకుంటే రక్షకుడే భక్షిస్తు ఎర్రబంగారమును అదినాయకుడి అండతో యద్దేశ్చగా తరలిస్తున్న వైనము మహానంది మండలంలోని బసవాపురము పోలిమేరలో నిత్యము చోటు చేసుకుంటుంది. వివరాలోకి వెల్లితే మహనంది మండలంలోని గాజులపల్లె వద్ద ఉన్న బసవాపురగ్రామం వద్ద ప్రభుత్వనకు సంబందించిన బంజరు భూములున్నాయి. ఇందులో చాలా విలువైన ఎర్రమట్టి ఉంది. ఈమట్టితో ఇక్కడ అదినాయుకుడి అండగా ఓ విఆర్ఏ కుమారుడు యద్దేశ్చంగా అక్కడున్న ఎర్రమట్టిని ట్రాక్టర్లతో తలిస్తు లక్షలు గడిస్తున్నాడు. ముఖ్యంగ నల్లమల అటవీ ప్రాంతము కావమదుతో అడిగే వారు లేరు అనే విదముగా అ విఆర్ఏ తనయుడు ట్రాక్టర్ల సహాయంలో ఈ ఎర్రమట్టిని తరలిస్తున్నారు. అబంజరు భూములు తన సొంతము అన్నట్టుగా అక్కడ ప్రత్యేకంగా ఒక జేసిపిని ఏర్పాటు చేసి నిత్యము ఈ ఎర్రబంగారము తరలిస్తున్నారు. నిత్యము టిప్పర్లు, ట్రాక్టర్ల సహాయంతో మట్టి తీసుకుని వెల్లుతున్నారనే అరోపనులు ఉన్నాయి. ముఖ్యంగా గాజులపల్లె ప్రా ంతము నిత్యమురద్ద ఉంటుంది వేల కొలది వాహనాలు వెల్లుతుం టాయి దీనితో ఏ వాహనమేలో ఏమి తీసుకుని వెల్లుతున్నారో అర్ధము కాని స్థితి ఉంటుంది, దీనికితోడు అదినాయుడి అండగా ఉంటడముతో అ విఅర ఎ తనయుడి మట్టిని తరలిస్తు మూడు పూవ్వులు అరుకాయలుగా లక్షలు అర్జిస్తున్నా డనే అరోపనలు ఉన్నాయి. ఈమట్టిని ఇటుకల బట్టిలకు తరలిస్తు లక్షలు గడిస్తున్నారనే అరో పనలు వినిపిస్తున్నాయి. అదినాయుడి అండగా ఉండటముతో ఏ అదాకారి టిప్పర్లవైపు గానపి ట్రాక్టరల వైపు గాని కన్నెత్తి చూడరు. నూతనంగాజిల్లాకు వచ్చిన అదికారులైన దీనిపై దృష్టిపెట్టి బంజరు భూములను కాపాడాని కోరుతున్నారు.

## విధి నిర్వహణలో అవరోధాలను అధిగమించాలి

**- ఏఎస్పీ, డిఎస్పీ, ఆర్ఐలకు వీడ్కోలు : జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పోలీస్ కర్తవ్య విధి నిర్వహణలో అవరోధాలను అదిగమించి ఛాలెంజ్‌గా తీసుకోవాలని, వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిఎస్పీలు మహేశ్వర్‌రెడ్డి, వెంకటరామయ్య, శ్రీనివాసరెడ్డి ఆర్ఐలు బదిలీపై వెళ్లనున్న నేపధ్యంలో విడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఘనంగా పూలమాలలతో శాలువలతో ఎస్పీ వారిని సత్కరించారు. ఈసందర ్భంగా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్ నుండి అఫీసర్ వరకు విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబరచాలన్నారు. ధైర్యం, పట్టుదల అంకుటిత దీక్షతో విధులు నిర్వహించాలని సూచించారు. నిత్యం విద్యార్థులుగా ఉండి సమాజంలో చట్టపరిధిలో జరుగుతున్న మార్పులు శాంతిభద్రతలలో కొత్తగా తలెత్తే సమస్యలపట్ల అవగాహన ఉండాలని సూచించారు. ముందస్తు ఎన్నికల్లో విధులు నిర్వహించేవారు ఎలాంటి ఒత్తిడిలకైనా తట్టుకొని విధులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఎఆర్ డిఎస్పీ రంగముని, రిజర్వు ఇన్‌స్పెక్టరు సుధాకర్, శ్రీనివాసులు, మంజునాథ్, ఆర్ఐలు దాదాపీరయ్య, అల్లా వుద్దిన్, వీరన్న, సోమశేఖర్, హార్షవర్ధన్‌రెడ్డి, చరణ్‌లు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అంటగట్టి నట్టేట ముంచారు

- గణేష్ సీడ్స్ షాపును ముట్టడించిన రైతులు
- షాపు యజమానిపై కఠిన చర్యలు చేపట్టాలి
- ప్రతిరైతుకు రూ.50,000 పరిహారం ఇవ్వాలి
- టిడిపి రైతు అధికార ప్రతినిధి రమాకాంత్‌రెడ్డి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 4,, ప్రభాతావార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన రైతులు దాసరి శ్రీనివాసులు, బొగ్గుల క్రాంతికుమార్‌లకు ఎమ్మిగనూరుకు చెందిన గణేష్ సీడ్ స్ యాజమాన్యం వారు నకిలీ విత్తనాలు అంటగట్టి నట్టేట ముంచారని టిడిపి రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. రైతులు నష్టపోవడానికి కారణమైన శ్రీ గణేష్ సీడ్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని నష్టపోయిన ప్రతిరైతుకుఎకరానికి రూ.50,000 నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులతో కలిసి టిడిపి నాయకులు ఆదివారం మధ్యాహ్నం ఎమ్మిగనూరులో ఉన్న శ్రీ గణేష్ హైబ్రిడ్ సీడ్ స్ షాపును ముట్టడించారు. రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టడంపై షాపు యజమానితో వాగ్వివాదానికి దిగారు. షాపును మూసివేసి, షాపుముందు బైఠాయించి నిరసన తెలియజేశారు. నష్టపోయిన రైతులకు భరోసా ఇచ్చేంతవరకు కదిలే ప్రసక్తే లేదని రమాకాంత్‌రెడ్డి షాపు యజమానులతో మాట్లాడారు. వరుసగా నకిలీ విత్తనాలు బారినపడి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని వారంరోజుల్లోపు రైతులకు న్యాయం చేయకపోతే షాపు లైసెన్ స్ రుద్దచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల యేసేపు, జాలవాడి ముక్కన్న, నరసన్న, నాగరాజు, రాఘవేంద్ర వివిధ గ్రామాల రైతులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు కల్పిస్తున్న ప్రభుత్వం

**- ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**



**వగరూరు(మంత్రాలయం), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్‌ను వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంఎల్ఏకు ఘనంగా స్వాగతం పలికారు. శిలాఫలకం ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి ఈ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం చేశారు. ఈ సందర భ్ంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు వైద్యసేవలు అందించే నిమిత్తం రూ.17.50 లక్షలతో హెల్త్ సెంటర్‌ను నిర్మించినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యాధికారులు సైతం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు చేయాలని కోరారు. అనంతరం ఎంఎల్ఏ, ప్రదీప్‌రెడ్డిని గ్రామ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, నాయకులు వీరారెడ్డి, వీరభద్రారెడ్డి, జయరా ంరెడ్డి, పిఆర్‌డిఈ అశ్వత్థామ, ఏఈ నరసింహులు, మండల వైద్యాధికారిణి గోవిందమ్మ, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో మొదలైన రిజిస్ట్రేషన్‌లు..

- మొరాయిస్తున్న సర్వర్..
- జాయింట్ రిజిస్ట్రర్ అధికారిగా సచివాలయ కార్యదర్శి..



**కోసిగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** పేదలందరికీ జగనన్న ఇళ్ల పథకంలో లబ్దిదారులకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభమయింది.. ఆదివారం పలు సచివాలయాల్లో కార్యదర్శి జాయింట్ రిజిస్ట్రార్‌గా ఈ జగనన్న ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయి.. ముఖ్యంగా గతంలో పేదలకు రెవిన్యూ అధికారుల ద్వారా పొందిన ఈ పట్టాలను లబ్దిదారుడు తన పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఈ ప్రక్రియ కొనసాగించారు.. దీంతో ఈ పట్టాలు రిజిస్ట్రేషన్‌తో లబ్దిదారులు శాశ్వత యజమానులుగా గుర్తింపు బదుతారు.. అయితే సంబందిత కంప్యూటర్ సర్వర్లు మొరాయించడంతో ప్రక్రియ మందకొడిగా సాగింది.. అయితే కోసిగి మండలంలోని 13 సచివాలయాల్లో ఈ రిజిస్ట్రేషన్లు ఈవోపిఆర్‌ఆర్‌డి హారూన్ రశీద్ నేతృత్వంలో తహశీల్దార్ రుద్రగౌడ్ ఆధ్వర్యంలో సచివాలయాల కార్యదర్శులు, సచివాలయాల విఆర్‌వోల సహకారంతో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు లబ్దిదారుల పేరిట అయ్యాయి.. మండలం మొత్తం మీద ఆదివారంతో సుమారు 330 లబ్దిదారులకు రిజిస్ట్రేషన్లు చేసినట్లు రెవిన్యూ అధికారులు తెలుపుతున్నారు.. గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంటి లబ్దిదారునికి ఈకేవైసీ ద్వారా రిజిస్ట్రేషన్ చేయడం జరిగినట్లు తెలిపారు.. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ విధానాన్ని ఇవోపిఆర్‌డి హారూన్ రశీద్, తహశీల్దార్ రుద్రగౌడ్‌ల ఆధ్వర్యంలో ఆర్ఐ తిక్కస్వామి, విఆర్‌వోలు యేసుదాసు, వీరేష్, అనురాధలు పర్యవేక్షించారు.. పేదలందరికీ జగనన్న ఇళ్లపథకంలో లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరిత గతిన చేపట్టాలని ఆదేశించారు.. ముఖ్యంగా ఫిబ్రవరి మూడో వారం నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశాలు జారీ అయినట్లు వారు తెలిపారు..

## దేశఖ్యాతిని నలుదిశల్లో వ్యాపింప చేసేదిక్రీడలే..

**- అబిరుచి మదు**



**నంద్యాల, పిబ్రవరి 4, ప్రభాతవార్తప్రతినిధి :** మన దేశఖ్యాతిని నలుదిశల్లో వ్యాపిం్ప చేసేది క్రీడలేనిన బిజెపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి అబిరుచిమదు అన్నారు. అదివారము స్థానిక క్రీడాల మైదానములో క్రీడాకారులతో కలిసి బిజెపి అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మదు క్రికెట్‌క్రీడలో పాల్గొ్న్నారు ఈసందర్బముగా వారితో కలిసి అయనబ్యాటింగ్ చేశారు. గతంలో అయన విద్యార్థి దశలో కోవెలకుంట్ల ప్రభుత్వం జూనియర్ కాలేజిలో ఇంటరు చదువ సమయంలో క్రీడాలల్లో మేటిగా నిలిచే వారు .ఈసందర్బముగా అయన మాట్లాడుతూ తనకు క్రీడలంటే చాలా ప్రీతి అన్నారు క్రీడాకారులకు ఎలాంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని చెప్పారు. ముఖ్యంగ ఖవిద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు రానించాలని చెప్పారు. మన దేశం ఖ్యాతిని విదేశాలో సైతము చాటి చెప్పేవి ఈ క్రీడలే అన్నారు.

## ప్రజల ఆయుధం పత్రికలు.... సర్పంచ్ ఉషారాణి



**మిడుతూరు, ఫిబ్రవరి04, ప్రభాతవార్త;** కలం ఎంతో గొప్పదని దాని ప్రభావం ఎందరో తలరాతలు మారిన సందర్భాలు ఉన్నాయని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పత్రికలు వారధి ఒక్కటే కాదు ప్రజలకు ఆయుధం వంటిదని నాగలూటి గ్రామ సర్పంచ్ తమ్మిడల ఉషారాణి అన్నారు. గ్రామంలో వార్తా జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ న్యాయంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని రావాల్సిన బాధ్యత పత్రికల భుజస్కందాలపై ఉందన్నారు. ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు ఎక్కడా పక్కదోవ పట్టకుండా అర్హులకు చేర్చే పాత్రలో పత్రికలు కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తమ్మిడల సర్వేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిడల నాగతులసిరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, తమ్మిడల చిన్నపుల్లారెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌ను ఢీకొన్న కారు.. బాలుడు మృతి..



**ఆలూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** మండల పరిధిలోని హులేబీడు గ్రామ శివారులో ఆదివారం మొద్దీన్, గణేష్ అనే ఇద్దరు చిన్నారులు సైకిల్‌పై బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తుండగా బళ్లారి నుంచి రాయచూర్ వైపు వెళ్తున్న కెఏ 35-డి 3174 నంబరు గల కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మొద్దీన్ అనే బాలుడి పరిస్థితి విషమంగా మారడంతో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మరోబాలుడు గణేష్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. కారును పట్టుకుని గ్రామస్తులు పోలీసులకు అప్పజెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సంసిద్ధం - మాజీ ఎమ్మెల్యే బీసీ

- తేదేపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** గడిచిన ఐదు సంవత్సరాలల్లో ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాన్ని ఈ సైకో జగన్‌రెడ్డి పూర్తిగా భ్రష్టు పట్టించాడని అలాగే రా ష్ట్రంలో ఎక్కడా ఆదాయం పెరగలేదు, ఉద్యోగాల కల్పన జరగలేదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. దీంతో ప్రజలు తీవ్రంగా విసుగు చెందారని జగన్‌రెడ్డిని ఇంటికి పంపిందేకు సంసిద్దులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా తేదేపా అధికారంలోకి వస్తేనే రా ష్ట్రాభివృద్ధితోపాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఆదివారం బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి బాబు ష్యూరిటీ భవిష యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే స్థానిక తేదేపా నాయకులు, మాజీ ఎంపిపి అంబల రామకృష్ణారెడ్డితో పాటు తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్టను ఇవ్వకుండా పేద ప్రజల పండుగ సంతోషాన్ని ఈ అసమర్థ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దూరం చేశారన్నారు. అలాగే మద్యపాన నిషేధం చేసిన తరువాతనే 2024 ఎన్నికల్లో ఓటు అడుగుతానని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓటు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు, బీసీ కుటుంబ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పింగలి సూరన్న సాహిత్యం మరువలేనిది

**- ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** శ్రీకృష్ణ దేవరాయల అష్టాన అష్టదిగ్గజ కవులలో ఒకరైన పింగలి సూరన్న నంద్యాల ప్రాంతానికి చెందిన సాహితీ దిగ్గజమని ఈప్రాంత వాసులు కావడం గర్వకారణమని నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నందిరైతు సమాఖ్య మాతృభాష పరిరక్షణ సమితి అధ్వర్యంలో పుస్తకావిష ్కరణ సభను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, అంతర్జాతీయ శాస్త్రవేత్త డా.రవీంద్రనాధ్, ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశం సులోచన, కైప రాముడు, డా.ఉదయశంకర్‌లు మాట్లాడుతూ పింగలి సూరన్న స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలుగు సాహిత్య అభివృద్ధికి కవులు, రచయితలు కృషిచేయాలని కోరారు. కళాపూర్ణోదయం ప్రబంధ యుగంలో ఒక సృష్టి అని కొనియాడారు. కార్యక్రమంలో డా.దివి హైగ్రీవాచార్యులు, డా.దండబోయిన పార్వతీదేవిలు, డా.సహాదేవుడు, మాతృభాష పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, డా.రమణమూర్తి, శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయ సంఘం నేత ముత్తోజీ వీరబ్రహ్మం. రచయితలు డా.కిశోర్‌కుమార్, సుబ్బలక్ష్మమ్మ, లక్ష్మయ్య, నీలకంఠమాచారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అనుచరులు టిడిపిని వీడి వైసీపీలో చేరిక



**నంద్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అనుచరులు 3వ వార్డుకు చెందిన అల్తాఫ్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. శిల్పామోహన్‌రెడ్డి వీరందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర ్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చడమే కాకుండా సంక్షేమ అభివృద్ధిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఎమెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారని మేమంతా వారి వెంటే ఉంటామని వచ్చే ఎన్నికల్లో కూడ శిల్పా రవిరెడ్డి గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. అనంతరం మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఓల్డ్‌టౌన్ మూడవ వార్డుకు చెందిన టిడిపి నాయకులు అల్తాఫ్ అధ్వర్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. గతంలో 3వ వార్డు టిడిపి కంచుకోటగా ఉండేదని అయితే ఆ వార్డులో వైసీపీ జెండా ఎగురవేశామన్నారు. వీరంతా వైయస్ఆర్ పార్టీని గెలిపించాలని, కష్టపడి పనిచేసి పార్టీ ఉన్నతికి కషిచేయాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా, శిల్పా రవిరెడ్డిని ఎమ్మెల్యేగా, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్గనిర్దేశంలో నడుస్తూ మరోసారి రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని ఆకాంక్షించారు. త్వరలో టిడిపి నుండి అత్యధికంగా వైసీపీలోకి రానున్నారని తెలిపారు.

## అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్ వద్ద రూ.13లక్షలు నగదు పట్టివేత



**నందికొట్కూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు వద్ద ఉన్న అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై నాగార్జున సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా డోన్‌కు సంభధించిన శ్రీనువాసుగౌడ్ అను వ్యక్తి ఎటువంటి దృవీకరణ పత్రాలు లేకుండా రూ.13లక్షలు తరలిస్తూండగా పట్టుకున్నట్లుగా ఎస్సై తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాబోవు సార్వత్రిక ఎన్నికల సంధర్భంగా ఆదివారం వాహనాల తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన డబ్బును డిప్యూటి తహసిల్దార్ సోమేశ్వరీదేవి, వి.ఆర్.ఓ.ల సమక్షంలో పంచనామా చేసి సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.